19వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
బుధవారం 12 నవంబరు 2025
పేజీలు 8





# ఏపి బ్రాండ్‌కు కొత్త యుగం

- వారి రాజ్యంలో పరిశ్రమలు పారిపోయాయి
- ప్రజాధనాన్ని వృథా చేశారు
- ఇక నుంచి పెట్టుబడుల జలపాతం ప్రారంభం
- రూ.10 లక్షల కోట్ల ఎంఓయూలు, 8 లక్షల ఉద్యోగాల కల సాకారం
- 17 జిల్లాల్లో 49 పార్కులకు శంకుస్థాపన
- ప్రకాశం బంగారు భూమి.. కనిగిరి కనకపట్నం
- 2026 నాటికి వెలుగొండ పూర్తి
- కనిగిరిలో ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు

4,5 లో...



# శభాష్ ఉగ్ర

**లింగన్నపాలెం సభలో సీఎం చంద్రబాబు ప్రశంసలు**

**48 గంటల్లో మహా ప్రణాళిక**

**సీఎం పర్యటనను విజయవంతం చేసిన ఎమ్మెల్యే ఉగ్ర**

**ఎక్కడా లోపాల్లేకుండా చక్కబెట్టిన వైనం**

**అధికారులను అప్రమత్తం చేసి మౌలిక వసతులపై దృష్టి పెట్టిన ఉగ్ర నరసింహారెడ్డి**

**ఉగ్ర భుజం తట్టి ఇదే టిడిపి శైలి అని ప్రశంసించిన సీఎం**

పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజక వర్గంలో మరోసారి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తనదైన శైలి నిర్వహణతో రాష్ట్ర నాయకత్వాన్ని మంత్రముగ్ధుల్ని చేశారు. పిసిపల్లి మండలం లింగన్నపాలెంలో జరిగిన ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు మంగళవారం పాల్గొనగా 48 గంటల వ్యవధిలోనే ఉగ్ర నిర్వహించిన ఏర్పాట్లు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ యంత్రాంగాన్ని చురుగ్గా కదిలించి ఎక్కడా లోపం లేకుండా ప్రతి అంశాన్ని స్వయంగా పర్యవేక్షించారు. సీఎం మిగతా 6లో





# వ్యాపారవేత్తలకు మరింత ప్రోత్సాహం

**చేనేత పార్కు నిర్మాణానికి ఎమ్మెల్యే కొండయ్య శంకుస్థాపన**

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్, అధికారులు**

**23 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన చేనేత పార్కు నిర్మాణం**

సూర్యప్రతినిధి, బాపట్ల

బాపట్ల జిల్లాలో వ్యాపార రంగానికి అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని ప్రతి ఒక్కరూ వ్యాపారవేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్ అన్నారు. మంగళ వారం చీరాల నియోజకవర్గం వేటపాలెం మండలం నాయినిపల్లి గ్రామంలో ఎం.ఎస్.ఎం.ఈ చేనేత టెక్స్‌టైల్స్ పార్కుకు జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, చీరాల శాసనసభ్యులు ఎం.ఎం.కొండయ్య శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలు స్థాపించడానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున వ్యాపారవేత్తలను ప్రోత్సహిస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 26 జిల్లాల్లో 80 ఏ.ఎస్.ఎం.ఇ పరిశ్రమలను స్థాపించడానికి ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో ప్రారంభిస్తున్నారని చెప్పారు. జిల్లాలో నిజాంపట్నం, అమృతలూరుమండలం గోవాడ, వేటపాలెం మండలం నాయినిపల్లి మూడు ప్రాంతాలలో పరిశ్రమలను కూడా స్థాపించడానికి ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో శంకు స్థాపనలు చేయడం జరిగిందని చెప్పారు. జిల్లాలో ఆక్వా రంగం, మిగతా 6లో





# కేంద్రం దృష్టికి తీసుకువెళ్తాం

**తుపాను ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటన**

**దెబ్బతిన్న పంట పొలాలు, రహదారులు పరిశీలన**

**నష్టం వివరాలను సేకరించిన బృందం**

సూర్యప్రతినిధి, బాపట్ల

మొంథా తుపానుతో బాపట్ల జిల్లాలో జరిగిన నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని కేంద్ర బృందం సభ్యురాలైన కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి పౌసుమి బసు తెలిపారు. మొంథా తుపాను దాటికి బాపట్ల జిల్లాలో దెబ్బతిన్న ప్రాంతాలలో కేంద్ర బృందం మంగళవారం పర్యటిం చింది. కేంద్ర బృందం సభ్యులైన కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి పౌసుమి బసు, కేంద్ర ఆర్థిక శాఖ ఎఫ్‌సిడి ఉపసంచాలకులు మహేష్ కుమార్, రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ శశాంక్ శేఖర్‌రాజ్, ఎన్ఆర్ ఎస్‌సిఐఎస్ఆర్ఓ శాస్త్రవేత్త సాయి భగీరథ్, రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్‌జైన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌లు కలిసి మిగతా 6లో

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## లాంగ్ జంప్‌లో కాంస్య పతకం సాధించిన వైష్ణవి

వేటపాలెం, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాసలో ఈ నెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-14 బాల, బాలికల అథ్లెటిక్స్ రాష్ట్రస్థాయి పోటీలలో వేటపాలెం బాలికోన్నత పాఠశాల విద్యార్థిని ఎల్. వైష్ణవి ప్రదర్శనతో ఆకట్టుకుంది. ఈ పోటీలలో జి. రోజా 100, 200 మీటర్ల పరుగు పందెంలో పాల్గొనగా, 9వ తరగతి విద్యార్థిని ఎల్. వైష్ణవి 100 మీటర్లు, లాంగ్ జంప్ విభాగాల్లో తన ప్రతిభ చూపించింది. లాంగ్ జంప్ పోటీలలో రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం సాధించి కాంస్య పతకం గెలుచుకుంది. ఈ విజయంపై ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని సంతోషం వ్యక్తం చేశారు. పీడీలు జె. దేవబిక్షం, జె. శ్రావణి, స్టాఫ్ సెక్రటరి కె. సోమశేఖర్, యు. వేణు గోపాల్, ఏ.వి. సుబ్బారావు, టీచర్లు, విద్యార్థులు వైష్ణవిని అభినందించారు.



## నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

చీరాల, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీమంత్రి బాపట్ల జిల్లా వైఎస్సార్సీపి ఇంచార్జి మేరుగ నాగార్జున డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చీరాల ఆర్డీవో కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. తుఫాను ప్రభావంతో నీట మునిగిన పంట పొలాలు, చేనేత మగ్గాల వివరాలను నిష్పక్షపాతంగా నమోదుచేసి చీరాలలో తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న కేంద్ర బృందానికి అందజేయాలని కలెక్టర్ ను కోరారు. తుఫాను బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల, బాపట్ల, రేపల్లె నియోజవర్గాల వైఎస్ఆర్సిపి ఇంచార్జిలు కరణం వెంకటేష్, కోన రఘుపతి, డాక్టర్ ఈ ఊరి గణేష్ పాల్గొన్నారు.



## 'ఎసెన్సియల్ ట్రాన్స్‌ఫర్మేషన్' పుస్తకావిష్కరణ

నగరం, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో కెమిస్ట్రీ అధ్యాపకులుగా పనిచేస్తున్న ప్రసన్నబాబు రచించిన "ఎసెన్సియల్ ట్రాన్స్‌ఫర్మేషన్" పుస్తకాన్ని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బచ్చయ్య చౌదరి ఆవిష్కరించారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో ఈ పుస్తకం రూపొందించటం అభినందనీయమని, విద్యార్థులకు ఉపయోగపడే మరిన్ని పుస్తకాలు రచించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల పాలక వర్గ వైస్ ప్రసిడెంట్ నర్రా వెంకటకృష్ణప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, అధ్యాపకులు డాక్టర్ పి. శ్రీనివాసరావు, కార్యాలయ సూపరింటెండెంట్ అమరేష్‌రెడ్డి, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## అమ్మవారిని దర్శించుకున్న బుర్రా మధుసూదన్ యాదవ్

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ ఓరుగంట అమ్మవారిని కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు బుర్రా మధు సూదన్ యాదవ్ మంగళవారం దర్శించుకుని అయ్యప్ప స్వామి దీక్షాదారులు అందించిన తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నన్నం పోతురాజు, కేశవరపు జాలి రెడ్డి,తోకల కొండ య్య, గణేశం గంగిరెడ్డి, ముప్పవరపు కిషోర్, సన్నెబోయిన సుధాకర్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

సూర్యప్రతినిది, బాపట్ల

మహనీయుడు అబ్దుల్ కలాంభారత విద్యా వ్యవస్థకు బలమైన పునాది వేసిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ తెలిపారు. భారత స్వాతంత్ర్య సమరయోధుడు, దేశపు తొలి విద్యాశాఖా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతిని మంగళవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఉమా మహేశ్వర్ ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఉమా మహేశ్వర్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్యం పోరాట చరిత్రలో విశిష్ట స్థానం సంపాదించిన మహనీయ నాయకుడని పేర్కొన్నారు.



ఆయన గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల వంటి స్వాతంత్ర్య సంగ్రామాల్లో కీలక పాత్ర పోషించారని తెలిపారు. దాదాపు 10 సంవత్సరాల పాటు జైలు శిక్ష అనుభవిస్తూ దేశ స్వాతంత్ర్యానికి తన జీవితాన్ని అంకితం చేశారని చెప్పారు. మౌలానా ఆజాద్ గారు 1888 నవంబరు 11న మక్కాలో జన్మించారని తెలిపారు. స్వాతంత్ర్యం తరువాత దేశ తొలి విద్యాశాఖా మంత్రిగా బాధ్యతలు స్వీకరించి భారత విద్యా వ్యవస్థకు బలమైన పునాది వేశారన్నారు. వయోజన అక్షరాస్యత, సార్వత్రిక ప్రాథమిక విద్య, బాలికా విద్యా ప్రోత్సాహం మరియు వృత్తి విద్యా అభివృద్ధికి ఆయన విశేష కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు ఏవో బి. శ్రీనివాసరావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ జి. నారాయణ, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ ఆర్.అహ్మద్ జానీ, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ యు. శ్రీనివాసరావు, అడ్మిన్ ఆర్.ఐ షేక్.మౌలుద్దీన్, తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి చిత్రపటానికి పుష్పాలు సమర్పించి నివాళులు అర్పించారు.

## 'సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ అండ్ డిజిటల్ ఫోరెన్సిక్స్' వర్క్‌షాప్

బాపట్ల, మేజర్‌న్యూస్: ఐదు రోజుల వర్క్‌షాప్‌ను CSE (సైబర్ సెక్యూరిటీ) విభాగం ఆధ్వర్యంలో మంగళవారం నుండి నిర్వహిస్తున్నారు. కార్యక్రమాన్ని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్-2 పి. చంద్రశేఖర్, కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్. రమా దేవి , విభాగ ఫ్యాకల్టీ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు. ముప్పలనేని శ్రీనివాస్ మాట్లాడుతూ, "సైబర్ నేరాల పరిజ్ఞానం ఈ రోజుల్లో అత్యంత అవసరం. విద్యార్థులు ఇలాంటి వర్క్‌షాప్‌ల ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి" అని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్. రమా దేవి మాట్లాడుతూ, "డిజిటల్ ప్రపంచంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్నాయి. విద్యార్థులు సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిజిటల్ ఫోరెన్సిక్స్



రంగాల్లో ప్రావీణ్యం సంపాదించడం అత్యంత అవసరం. ఈ వర్క్‌షాప్ ఆ దిశగా గొప్ప అడుగు" అని తెలిపారు. ఈ వర్క్‌షాప్‌కు విజయవాడకు చెందిన సుప్రజా టెక్నాలజీస్ (Supraja Technologies) సంస్థ నుండి వచ్చిన K కుమార్, ఆయన టీమ్ సభ్యులు రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ వర్క్ షాప్ నవంబర్ 15 వరకు కొనసాగుతుందని చివరి రోజు ఉత్తమ ప్రదర్శన కనబరిచిన బృందాలకు బహుమతులు ప్రధాన చేపడుతున్నట్లు తెలిపారు.

## బాలకోటేశ్వరస్వామి దేవాలయం చైర్మన్‌గా సత్యం





రేపల్లె, మేజర్‌న్యూస్: రూరల్ మండలం అరవపల్లి శ్రీ బాలకోటేశ్వర స్వామి వారి ఆలయ ట్రస్ట్ బోర్డు అధ్యక్షులు గా కొమ్మూరు సత్యం, సభ్యులుగా బొందలపాటి వెంకట నాగ మల్లిఖార్జునరావు, భూపతి బాలకృష్ణ, పడమటి వెంకటేశ్వరమ్మ, బొడ్డు రాజకుమారి, నల్లూరి వరలక్ష్మి, వీరంకి కోటేశ్వరరావు, చావలి రమేష్ ల ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్, కృష్ణ పశ్చిమ నీటి సంఘాల ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధర రావు, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ జి.వి నాగేశ్వరరావు, చెరుకుపల్లి మండల పార్టీ అధ్యక్షులు తాతా ఏడుకొండలు, నర్రా వెంకట కృష్ణ ప్రసాద్ (బుజ్జి), గుర్రం మురహరి, దండుప్రోలు పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు రాకకు స్వాగతం: పోతిరెడ్డి తిరుపతిరెడ్డి

పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలో చురుకైన రాజకీయ చైతన్యానికి ప్రతీకగా నిలిచిన టిడిపి సీనియర్ నాయకుడు పోతిరెడ్డి తిరుపతిరెడ్డి మరోసారి పార్టీ పట్ల తన అంకితభావాన్ని చాటారు. పిసిపల్లి మండలం లింగన్నపాలెంలో మంగళవారం జరిగిన ఎంఎస్‌ఎంఈ పార్క్ ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి స్వాగతం తెలుపుతూ ఆయన చూపిన చొరవ స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. సూర్య దినపత్రికలో రాష్ట్ర పత్రికలో కనిగిరి ప్రాంతీయ నాయకత్వం ప్రాధాన్యంగా ప్రస్తావించబడిన వార్తను స్వయంగా చూసిన పోతిరెడ్డి తిరుపతిరెడ్డి ఆనందంతో మెరిసిపోయారు. ఇది చంద్రబాబు నాయకత్వానికి ప్రజలు ఇచ్చిన గౌరవం అని ఆయన ఆత్మీయంగా వ్యాఖ్యానించారు. దీర్ఘకాలం టీడీపీకి సేవలందించిన ఈ సీనియర్ నేత నిబద్ధతతో



పని చేస్తేనే పార్టీ బలోపేతం సాధ్యమని ఎప్పుడూ ముందుండి చెబుతుంటారు. స్థానిక కార్యకర్తలతో కలసి ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొనే పోతిరెడ్డి తిరుపతిరెడ్డి ఈ సందర్భంగా కూడా తన హాజరుతో టీడీపీకి కొత్త ఉత్సాహం తెచ్చారు. సభలో ఆయన ఉనికి చూసి నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. పోతిరెడ్డి తిరుపతిరెడ్డి, కనిగిరి టీడీపీ ఆత్మ అంటూ పలువురు ప్రశంసించారు.



## పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల తనిఖీ

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలో ఫుడ్ కార్పొరేషన్ సభ్యురాలు దేవి మంగళవారం పలు పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈరోజు, రేపు బాపట్ల జిల్లాలో పర్యటన కొనసాగుతుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజన వసత కల్పించా లన్నారు. అంగన్వాడీ సెంటర్లలో గర్భిణీలు,బాలింతలకు ప్రభుత్వం అందించే పోషకాహారన్ని సకాలంలో అందిం చాలని సెంటర్లకు వచ్చే పిల్లలని శ్రద్ధగా చూసుకోవాలని టీచర్లకు సూచనలు చేశారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్ వెహికల్ చెకింగ్‌లో ఎస్ఐ చంద్రావతి

బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్లు టూ వీలర్స్ పై వెళ్తూనవారిని ఆపి మంగళవారం వారికి పలు సూచనలు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, వెహికల్ తో బయటికి వెళ్లేటప్పుడు పత్రాలు జాగ్రత్తగా ఉంచుకోవాలని, హెల్మెట్ తప్పనిసరి గా ధరించాలని, అతివేగంగా డ్రైవింగ్ చేయకూడదని, రోడ్డుపై జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ చంద్రావతి తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



## వైసిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

చీరాల, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మెడికల్ ప్రైవేట్మేరకు చీరాల నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వం అమలు చేస్తున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు..చీరాల కోర్టు భవన సముదాయం నందు మెయిన్ గేటు పక్కన రచ్చబండ,సంతకాల సేకరణకార్యక్రమంనిర్వహించారు. ముఖ్య అతిథిగా చీరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ కరణం వెంకటేష్ బాబు పాల్గొన్నారు.





# గంగాపాలెం ఇండస్ట్రియల్ పార్కుతో ఉపాధి అవకాశాలకు దారి

**యంఎస్‌యంఈ ఇండస్ట్రియల్ పార్క్ శంకుస్థాపన చంద్రబాబు వర్చువల్‌గా ప్రారంభం**

**ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు శిలాఫలకం ఆవిష్కరణ**

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు వర్చువల్ విధానంలో యర్రగొండపాలెం మండలం గంగా పాలెంలో ఏర్పాటు కానున్న యంఎస్‌యంఈ ఇండస్ట్రియల్ పార్క్‌కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానికంగా ఏర్పాటు చేసిన లైవ్ స్క్రీన్ ద్వారా వీక్షించిన యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు శంకుస్థాపన శిలాఫలకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ గంగా పాలెం ఇండస్ట్రియల్ పార్క్ యర్రగొండపాలెం నియోజకవర్గానికి మైలురాయిగా నిలుస్తుంది. ఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు సృష్టిం చడం, గ్రామీణ పారిశ్రామిక అభివృద్ధికి దోహద పడడం లక్ష్యంగా సిఎం చంద్రబాబునాయుడు తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో దూరదృష్టి కలిగినది. పరిశ్రమలతో పాటు వసతుల అభివృద్ధికి కూడా ప్రభుత్వం కృషి చేస్తోంది అని తెలిపారు. ఈ సమా వేశం ముగిసిన అనంతరం గ్రామ ప్రజలు సీఎం చంద్రబాబునాయుడు తీసుకున్న ఈ అభివృద్ధి నిర్ణ యంపై హర్షంవ్యక్తం చేశారు. మన ప్రాంతం కూడా పరిశ్రమల కేంద్రంగా మారబోతోందన్న ఆలోచనే ఆనందం గా ఉంది అని పలువురు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.



## హౌసింగ్ బోర్డులో కారు బీభత్సం

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: స్థానిక హౌసింగ్‌బోర్డు కాలనీలో ఓ కారు మంగళవారం సాయంత్రం బీభత్సం సృష్టించింది. సుమారు 5.30గంటల నుంచి ఆరు గంటల ప్రాంతంలో కొంతమంది యువకులు ఓ కారు తీసుకొని వెళ్లి హౌసింగ్‌బోర్డు కాలనీలోని ఓ హోటల్ వద్ద టీ తాగారు. అక్కడ నుంచి ఓ యువకుడు కారు తీసుకొని ఓ రౌండ్ తిరిగి వస్తానంటూ హౌసింగ్‌బోర్డు కాలనీలో చక్కర్లు కొట్టాడు. ఈక్రమంలో ఆ యువకుడికి కారు స్టీరింగ్ కంట్రోల్ కాలేదు. దీంతో మెయిన్ రోడ్డు మీద వర్మా గ్రాండ్ సమీపంలో ఆగివున్న మోటార్ సైకిల్ వాహనాలను గుద్దాడు. సమీపంలో గోడను కూడా గుద్దాడు. ఎంతకు కారు కంట్రోల్ కాకపోవడంతో అటుగా వస్తున్న ఓ ట్రాక్టర్‌ను బలంగా ఢీకొట్టాడు.దీంతో కారు ట్రాక్టర్ వెనక టైర్‌ను ఢీకొని ఆగిపోయింది. ఈప్రమాదంలో ఓకుక్క ప్రాణాలు పోయాయి. సుమారు ఎనిమిది మోటారు సైకిల్స్ దెబ్బతిన్నాయి. ఓ ఇంటి గోడ పగిలిపోయింది. ఓ యువకుడు సృష్టించిన ఈ బీభత్సంతో ఆప్రాంతప్రజలంతా భయకంపితుల య్యారు. పెద్దగా అరుస్తూ కేకలు వేశారు. మనుషుల ప్రాణాలకు ఏమి కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కారు నడిపిన యువకుడిని చుట్టుముట్టిన స్థానికులు అతన్ని పట్టుకొని పోలీసులకు అప్పగించారు.

## పివిఆర్ గర్ల్స్ విద్యార్థులకు బ్రౌంజ్ మెడల్స్



ఒంగోలు కార్పొరేషన్, మేజర్ న్యూస్: ఈనెల ఆరో తేదినుంచి తొమ్మిదో తేది వరకు బెంగళూరు లో జరిగిన ఫైతాన్ నేషనల్ గేమ్స్ లో స్థానిక పివిఆర్ బాలికల పాఠ శాల విద్యార్థులు సత్తా చాటారు. గట్కా నేషనల్ గేమ్‌లో విద్యార్థులు ఎస్‌కె సుఫ్రత్, ఎస్‌కె ఫాతిమా, సిహెచ్.బాలచందన ప్రియలు బ్రౌంజ్ మెడల్స్ సాధించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను పివిఆర్ బాలికల పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. మెడల్స్ రావడానికి విద్యార్థులకు శిక్షణ ఇచ్చి తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయురాలు జ్యోత్స్నా దేవిని మంగళవారం స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రత్యేకంగా అభినందించారు. కాగా మెడల్స్ సాధించిన సుఫ్రత్, ఫాతిమాలు ఇద్దరూ అక్కాచెల్లెళ్లు కావడం విశేషం.

## ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభంలో నాయకులు



సిఎస్‌పురం,మేజర్‌న్యూస్:బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువతకు ఉపాధి అవకాశాలు లక్ష్యంగా ప్రారంభించిన ఎంఎస్ఎంఇ పార్కు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, సీనియర్ నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు, మాజీఎంపిపి తోడేటి పెదఅల్లూరయ్య, మండల పిఏసీఎస్ అధ్యక్షుడు చెరుకుపల్లె వెంకట ఒడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షుడు బత్తుల వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతో సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివునికి ప్రత్యేక అభిషేకాలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: పరమ పవిత్రమైన కార్తీక మాసంలో భాగంగా (3)వ కార్తీక సోమవారం సందర్భం గా తెల్లవారుఝాము నాలుగు గంటలకు గుంటి గంగమ్మ దేవస్థానం ఆలయ పరిధిలో ఉన్న మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఆలయ అర్చ కులు కామేశ్వరశర్మ అభిషేకాలు అర్చనలు నిర్వహిం చారు. అలాగే మాధవరం గ్రామంలో ఉన్న నీలకంఠే శ్వర స్వామి దేవస్థానంలో స్వామివారికి ఆలయ అర్చ కులు బెల్లంకొండ శ్రీనివాస్ శర్మ ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పలు దేవాలయాల్లో కార్తీకమాస జ్యోతులు వెలిగించారు. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు.

## నేటి ప్రజా ఉద్యమ సభకు తరలిరండి

సంతమాగులూరు మేజర్‌న్యూస్: వైద్య కళాశాల ప్రైవేటు కరణ విధానాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం అద్దంకిలో తలపెట్టిన ప్రజా ఉద్యమ సభకు మండలం నుండి వైసీపీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి రావాలని మండల వైసీపీ కన్వీనర్ ఉట్ల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు ప్రభుత్వ నిర్ణయంతో పేదవానికి వైద్య విద్య భారమవుతుందని మట్టిలో మాణిక్యాలు లాంటి పేద విద్యార్థులు భవిష్యత్తు అంధకారమవుతుందని నాగేశ్వరరావు అన్నారు బుధవారం అద్దంకిలో వైసిపి తలపెట్టిన ప్రజా ఉద్యమానికి ప్రజా సంఘాల నాయకులు కూడా తరలి రావాలని ఆయన కోరారు

## యడవల్లి, గంటవానిపల్లి గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని యడవల్లి, గంటవానిపల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ పాల్గొని గ్రామంలో సాగు చేసిన మిరపపంటను సందర్శించి రైతులకు యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌వి క్రిష్ణ వేణి, ఏపీ సీ.ఎన్.ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# విక్టరీ సింబల్‌తో వెలిగిన రమా శ్రీనివాస్

**చంద్రబాబు సభలో కనిగిరి మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆకర్షణ కేంద్రమైన క్షణం**

**తొలి వరుసలో విక్టరీ సింబల్ చూపిన రమా శ్రీనివాస్‌పై ప్రజల చూపు ఒక్కటే**



పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజక వర్గంలోని పీసీపల్లి మండల కేంద్రంలోని లింగన్న పాలెం గ్రామంలో ఎంఎస్ఎంఈ పార్క్ ప్రారం భోత్సవం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. సభలో అందరి చూపు ఆకర్షించిన వ్యక్తి కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యారవ రమా శ్రీనివాస్ చంద్రబాబుకు ఎదురుగా తొలి వరుసలో కూర్చొని రెండు చేతులతో విక్టరీ సింబల్ చూపుతూ చిరునవ్వుతో నిలిచిన దృశ్యం సభలోని ప్రజలలో ఉత్సాహం నింపింది. ఆ క్షణం సభ అంతా చప్పట్లతో మార్మోగింది. చంద్రబాబు కూడా ఆత్మీయంగా నవ్వుతూ రమా శ్రీనివాస్ వైపు తల ఊపడం సభలో హైలైట్‌గా మారింది. ఈ సభను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

# సీఎం సభకు భారీగా తరలిన కూటమి శ్రేణులు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మంగళవారం పిసిపల్లె మండలం జి.లింగన్నపాలెం గ్రామంవద్ద 20ఎకరాల విస్తీర్ణంలో సుమారు 7కోట్ల రూపాయ లతో నిర్మించిన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్ర మల పార్కు రాష్ట్రంలో ఇతర ఎంఎస్ఎంఇ పార్కులు పరిశ్రమల అభివృద్ధి ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు వచ్చిన విజనరీ నాయకుడు, రాష్ట్రాభివృద్ధి ప్రధాత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అధ్వర్యంలో ఘనస్వాగతం పలికేందుకు మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణంలోని టిడిపి కార్యాలయం నుండి తెలుగు దేశం జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు వందలాది వాహనాల్లో ఎంఎస్ఎంఇ పార్కు వద్దకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండలంలోని 23 గ్రామపంచాయితీల నుండి వాహనాలు పెట్టుకుని జెండాలు చేతబట్టి ప్రదర్శనగా విక్టరీ సంకేతాలు చూపిస్తూ ఉత్సాహంగా తరలివెళ్లారు. కార్యక్ర మం లో మండల తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయ కులు,ప్రజాప్రతినిధులు,అభిమానులు పాల్గొన్నారు.

## స్త్రీనిధి రుణాలను జాగ్రత్తగా పరిశీలించండి: స్త్రీనిధి మేనేజర్ నాగశంకర్



పంగులూరు,మేజర్‌న్యూస్: స్త్రీ నిధి రుణాలను అర్హులైన వారందరికీ ఇవ్వాలని స్త్రీ నిధి మేనేజర్ నాగ శంకర్ అన్నారు. మంగళవారం పంగులూరులోని వెలుగు కార్యాల యంలో గ్రామ ఐక్య సంఘాల ప్రతినిధులు,వివో ఏలు, డ్వాక్రా సంఘాలను లీడర్ల సమావేశంలో నాగ శంకర్ మాట్లాడారు. మండలంలో స్త్రీ నిధులు కోసం అనేకమంది మహిళలు దరఖాస్తులు చేసి ఉన్నారని, వాళ్ల డాక్యుమెంట్లను జాగ్రత్తగా పరిశీలించాలని నాగ శంకర్ సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి స్త్రీనిధి రుణాలుఅందే విధంగా చూడా లని, ఏ ఒక్కరిని అసంతృప్తి పరచరాదని ఆయన కోరారు. దరఖాస్తు చేసినప్పుడే దానికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు ఉన్నాయా లేవా, లేకపోతే వెంటనే సంబంధిత వ్యక్తులకు తెలియజేసి అవి తెప్పించుకోవాలని కోరారు. రుణాలు పొందిన మహిళలు కూడా సకాలంలో చెల్లించి, వారు చేసే వ్యాపారాలను అభివృద్ధి పరచుకునే విధంగా, కుటుంబ సంరక్షణకు ఉపయోగపడే విధంగా చూసుకోవా లని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం కోటేశ్వరరావు, సీసీ చంద్ర తదితరులు పాల్గొన్నారు.









# ఏపి బ్రాండ్‌కు కొత్త యుగం



**వారి రాజ్యంలో పరిశ్రమలు పారిపోయాయి - ప్రజాధనాన్ని వృథా చేశారు - ఇక నుంచి పెట్టుబడుల జలపాతం ప్రారంభం**

**రూ.10 లక్షల కోట్ల ఎంఓయూలు, 8 లక్షల ఉద్యోగాల కల సాకారం - 17 జిల్లాల్లో 49 పార్కులకు శంకుస్థాపన**

**ప్రకాశం బంగారు భూమి.. కనిగిరి కనకపట్నం - 2026 నాటికి వెలుగొండ పూర్తి**

**కనిగిరిలో ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు**










సూర్యప్రతినిధి, ఒంగోలు

ఏపి బ్రాండ్‌కు ప్రాణం పోశాం.. ఆ రాజ్యంలో పరిశ్రమలు పారిపోయాయి.. ప్రజాధనాన్ని వృథా చేశారు.. నేడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేస్తూ.. యువతకు ప్రాధాన్యత.. అన్ని ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధి.. క్వాంటం కంప్యూటింగ్, గ్రీన్ హైడ్రోజన్, గూగుల్ సెంటర్, 10 లక్షల కోట్ల ఎంఓయూలు, ఎనిమిది కోట్ల మంది యువతకు ఉద్యోగాలు ఈ ప్రభుత్వ బాధ్యత అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రానున్న రోజుల్లో ప్రకాశం బంగారు భూమిగా, కనిగిరి కనకపట్నంగా మారుతుందని పేర్కొన్నారు.

### ఏపికి కొత్త యుగం

ఏపీ అభివృద్ధి చరిత్రలో నేడు సువర్ణదినం. ఏపికి కొత్త యుగం ప్రారంభమైంది. పెట్టుబడుల జలపాతం మొదలైందని సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పీసీపల్లి మండల పరిధిలోని లింగన్నపాలెం సమీపంలో ఎంఎస్ఎంఈ పార్కును మంగళవారం ప్రారంభించారు. మరో 17 జిల్లాల్లో 49 పార్కులకు వర్చువల్ శంకుస్థాపన చేశారు. యువత ఆలోచనలకు ప్రభుత్వం చేయూత ఇస్తుందని, ప్రతి నియోజకవర్గం పరిశ్రమల కేంద్రంగా మారుతుందని చెప్పారు. విద్యుత్, నీరు, భూభాగం, రహదారులన్నీ సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ప్లగ్ అండ్ ప్లే పార్కులు ఏర్పడుతున్నాయని తెలిపారు.

### 10 లక్షల కోట్ల ఒప్పందాలు, 8 లక్షల మందికి ఉపాధి

సిఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల ఎంఓయూలు కుదురతాయి. ఇవి 8 లక్షల మంది యువతకు ఉద్యోగాలను అందిస్తాయి. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్, ఓర్వకల్లులో డ్రోన్ సిటీ వస్తున్నాయి. రిలయన్స్ బయోఫ్యూయెల్, సెమీకండక్టర్, గ్రీన్ హైడ్రోజన్ పరిశ్రమలు ఏపీలో స్థాపన దిశగా ఉన్నాయి అని వివరించారు.ఆ రాజ్యంలో పెట్టుబడిదారులు పారిపోయారు. ప్రజాధనాన్ని వృథా చేశారు. మేము పాడైన ఏపీ బ్రాండ్‌కు ప్రాణం పోశాం. గూగుల్ విశాఖలో లక్ష




కోట్ల పెట్టుబడితో వస్తోంది. ఇది పెట్టుబడిదారుల విశ్వాసానికి నిదర్శనం అన్నారు.

### ప్రకాశం ఇక నుంచి బంగారు భూమి

2026 నాటికి వెలుగొండ పూర్తి చేస్తాం. ప్రకాశం జిల్లా కరువు భూమి ఇక బంగారు భూమిగా మారుతుంది. శ్రీశైలం నీటితో పాటు గోదావరి నీళ్లు కూడా ఈ ప్రాంతానికి వస్తాయి. కనిగిరి కనకపట్నంగా మారుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

### మహిళలు, రైతులు అభివృద్ధి లక్ష్యాలను అందుకోవాలి

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దుతాం. రైతులు ఎఫ్‌పీఓలుగా తయారై పరిశ్రమల వైపు అడుగులు వేయాలి. హార్టికల్చర్, ఆక్వా, సర్వీస్ రంగాల అభివృద్ధి లక్ష్యంగా ఉంది. 15 శాతం వృద్ధి రేటు సాధించి సగటు ఆదాయాన్ని పెంచుతాం అని సీఎం వివరించారు. కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు ఉగ్రనరసింహారెడ్డి, దామచర్ల జనార్ధన్‌రావు, నూకసాని బాలాజీ, ఇంటూరి నాగేశ్వరరావు, కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, జనసేన జిల్లా ఇన్చార్జి రియాజ్, శ్యామల కాశిరెడ్డి, సీతారామయ్య, గొట్టిపాటి లక్ష్మి, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.










## టిడిపిలో చేరిన ఎంపిపి దంతులూరి

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి ఎంపిపి దంతులూరి ప్రకాశం కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు నాయుడు సమక్షంలో మంగళవారం టిడిపిలో చేరారు .ఎంపీపీ దంతులూరి ప్రకాశంకు సీఎం చంద్రబాబు నాయుడు పార్టీ కండువా వేసి పార్టీలో చేర్చుకున్నారు. ఈ కార్యాక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొండా కృష్ణారెడ్డి ఉన్నారు.

## కనిగిరి మున్సిపాలిటీలో పారిశుధ్య లోపం



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మున్సిపాలిటీలో పారిశుధ్య లోపం అధికంగా కనిపిస్తున్నది. కనిగిరి గార్లపేట బస్టాండ్ వద్ద పార్కు ప్రదేశంలో ఖాళీగా ఉన్న ప్రదేశంలో చెత్త మొత్తం తీసుకువచ్చి వేయడం వలన దుర్వాసన వెదజలుచున్నది. దీనివలన ప్రజలు ముక్కులు మూసుకొని వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడింది. పక్కనే ఉన్నటువంటి బాలికోన్నత పాఠశాల,నారాయణ ప్రైవేటు పాఠశాల, ఎమ్మెస్సార్ బాలికల జూనియర్ కళాశాల వంటి విద్యాసంస్థలు ఇక్కడే ఉన్నాయి.ఈప్రదేశంలో దుకాణదారులు చుట్టు ప్రక్కల కుటుంబాలు చెత్తా చెదారం మొత్తము ఇక్కడ వేయటం వలన ఆవులు కుక్కలు పందులు చెత్తను నాశనం చేయటం వలన దుర్వాసన వెదజల్లుచున్నది. దీనివలన ప్రజలకు అంటువ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నది. కాబట్టి మున్సిపాలిటీ అధికారులు పార్కు ప్రదేశంలో చెత్తాచెదారం వేయకుండా చూడాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు ఒక ప్రకటనలో కోరారు.

## ప్రమాదాల నివారణపై ఆటోడ్రైవర్లకు అవగాహన



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఆటో డ్రైవర్లకు ప్రమాద నివారణ భాగంలో స్థానిక ఎస్సై అంకమ్మ ఆటో డ్రైవర్లకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఆటో డ్రైవర్లు మద్యం తాగి నడపడం,పరి మితికి మించి ఆటోలో ఎక్కువమందిని ఎక్కించటం, ముందు సీట్లో అటు ఇటు కూర్చోబెట్టుకోవటం, సౌండ్ బాక్స్ అమర్చటం,హైవేపై అతివేగంగా నడపడం,రైతు కూలీలను 15 నుంచి 20 మంది దాకా ఎక్కించుకొని కూ లి పనులకు తీసుకెళ్లడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయటం, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి ఆటో ఇచ్చి నడపటం, మైనర్ బాలురలతో ఆటో నడిపించడం,సైబర్ నేరాలపై ఎస్ఐ అవగాహన కల్పించారు. పై నిబంధనలను అతిక్రమించినచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## శభాష్ ఉగ్ర

**మొదటి పేజీ తరువాయి** ఆదేశాల మేరకు రహదారులు, నీటి వసతులు, భద్రత, వేదిక ఏర్పాట్లు అన్నీ స్వయంగా సమీక్షించి అత్యంత క్రమబద్ధంగా పూర్తి చేశారు. కార్యక్రమానికి ఉదయం నుంచి భారీగా తరలివచ్చిన శ్రేణులకు టిఫిన్, భోజనం, తాగునీరు, వసతి వంటి అంశాల్లో ఎక్కడా రాజీ పడకుండా ఉగ్ర సునిశితంగా చూసుకున్నారు. సభా వేదిక దగ్గర ఆయన తీరును గమనించిన ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా భుజం తట్టి శభాష్ ఉగ్ర ఇలాగే పనిచేయాలి ఇది టీడీపీ శైలి అని ప్రశంసించారు. ప్రజలు, శ్రేణులు గర్వపడేలా కనిగిరి నియోజకవర్గాన్ని రాజకీయ పటంలో వెలుగొందించిన ఉగ్ర నరసింహారెడ్డి ఈ కార్యక్రమం ద్వారా మరోసారి తన చాతుర్యాన్ని నిరూపించారు. స్థానిక నేతలు, అధికారులు, పార్టీ శ్రేణులు ఆయన చొరవను మెచ్చుకుంటూ ఇలాంటి నాయకులే చంద్రబాబు కలల ఆంధ్రప్రదేశ్‌ను ముందుకు తీసుకెళ్తారు అని వ్యాఖ్యానించారు.

# తుపాను బాధితులకు పిడిసిసి బ్యాంకు చేయూత

### ఒకరోజు ఉద్యోగుల వేతనం రూ.5,24,092 విరాళం
### సిఎం చంద్రబాబుకు చెక్కును అందజేసిన ఛైర్మన్ డాక్టర్ సీతారామయ్య

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మొంథా తుఫాన్‌కు నష్టపోయిన ప్రజలు, రైతులకు పిడిసిసి బ్యాంకు ఆర్థిక చేయూతను అందించింది. ఉద్యోగుల ఒక రోజు వేతనం రూ 5,24,092లను విరాళంగా మంగళవారం జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు నగదు చెక్కును పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ డా. కామేపల్లి సీతారామయ్య అందజేశారు. 'మొంథా' తుఫాను వల్ల నష్టపోయిన రైతులకు, ప్రజలకు ఉమ్మడి ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఉద్యోగులు వారి అక్టోబర్ నెల నుంచి ఒక రోజు వేతనాన్ని రూ 5,24,092లను విరాళంగా అందజేసినట్లు సిఎంకు వివరించారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ సమక్షంలో ఈ చెక్కును అందజేశారు. విపత్తు సమయంలో రాష్ట్ర ప్రజలకు ఎల్లప్పుడూ చేయూత ఇచ్చుటకు ప్రకాశం



జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఉద్యోగులు ముందు ఉంటారని బ్యాంకు ఛైర్మన్ కామేపల్లి సీతారామయ్య ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా డాక్టర్ సీతారామయ్యకు సిఎం చంద్రబాబు నాయుడు అభినందించారు.







# కేంద్రం దృష్టికి తీసుకువెళ్తాం

**మొదటి పేజీ తరువాయి** చీరాల, వేటపాలెం, కారంచేడు మండలాలలో విస్తృతంగా మంగళవారం పర్యటించారు. తొలుత వేటపాలెం మండలం రామాపురం బీచ్ వద్ద రామాపురం వాడరేవు రహదారిపై 36 మీటర్ల మేర దెబ్బతిన్న రహదారి, కూలిన కల్వర్టును బృందం పరిశీలించింది. పర్యాటకులు నిత్యం సందర్శించే ప్రాంతాలను కలిపే రహదారిపై ఆరుచోట్ల కల్వర్టులు కూలిపోయాయని, రహదారులు పూర్తిగా ధ్వంసం అయ్యాయని కేంద్ర బృందానికి కలెక్టర్ వివరించారు. పొట్టి సుబ్బయ్య పాలెం బీచ్ వద్ద 80 మీటర్ల మేర దెబ్బతిన్న రహదారి, కూలిన కల్వర్టును కేంద్ర బృందం పరిశీలించింది. కారంచేడు మండలం స్వర్ణ గ్రామం రోడ్డులో కొమ్మమూరు కాల్వకు గండ్లు పడిన ప్రాంతాన్ని బృందం సభ్యులు పరిశీలించారు. ఎత్తిపోతల పథకం కింద సాగవు తున్న 150 ఎకరాలు నీట మునిగిన పొలాలను బృందం సభ్యులకు రైతులు చూపించారు. అనంతరం కారంచేడు మండలంలో దెబ్బతిన్న వరి పంట పొలాలను పరిశీలించారు. రైతు అనిల్ పొలంలోకి వెళ్లిన బృందం సభ్యులు వరి పంటను నిశితంగా పరిశీలించారు. ఒక ఎకరాకు 30 నుంచి 33 బస్తాలు వరి దిగుబడు వచ్చే పొలానికి పది ఎకరాలు కూడా రావంటూ రైతు వివరించారు. కారంచేడులోని కప్పల వాగు గండిపడిన ప్రాంతం, జాతీయ రహదారి కోతకు గురైన ప్రాంతాలను కేంద్ర కమిటీ సభ్యులు పరిశీలించారు. కప్పల వాగు, పర్చూరు వాగు కలిసే ప్రాంతంలో దెబ్బతిన్న జాతీయ రహదారి, బ్రిడ్జి, సమీపంలో దెబ్బతిన్న పొలాలు కాల్వ గట్టులను బృందం పరిశీలించింది. పరిశీలనకు వచ్చిన కేంద్ర బృందానికి జిల్లాలో జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ వివరించారు. నష్టం అంచనాలపై రూపొందించిన 60 పేజీల నివేదికను జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కేంద్ర బృందానికి అందజేశారు. బాపట్లకు అపార నష్టం వాటిల్లిందని కేంద్ర బృందం సభ్యురాలైన కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి పొసుమి బసు అన్నారు. మేము క్షేత్రస్థాయిలో స్వయంగా చూసిన విషయాలను కేంద్రానికి తెలియజేస్తామన్నారు. జల వనరులు, పంచాయతీ రాజ్ రహదారులు అధికంగా దెబ్బతినడం బాధా కరమన్నారు. దెబ్బతిన్న ప్రాంతాలన్ని సాధారణ స్థాయికి రావాలంటే అధిక నిధులు అవసరమ న్నారు. నష్టం పూడ్చడానికి అవసరమైన నిధులు వచ్చేలా మా వంతు కృషి చేస్తామని తెలిపారు. మొంథా తుపాను ప్రభావంతో బాపట్ల జిల్లాలో 220 గ్రామాలు దెబ్బతిన్నాయని, 30 గ్రామాలు నీట మునిగాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్‌కుమార్ కేంద్ర బృందానికి వివరించారు. తుపాను దాటికి బాపట్ల జిల్లాకు మొత్తంగా రూ.370.02 కోట్లు నష్టం వాటిల్లిందని కలెక్టర్ చెప్పారులి. 31,490 కుటుంబాలు వివిధ రకాలుగా తుపాను దాటికి నష్టపోగా, 21,894 మంది నిరాశ్రయులై పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందారన్నారు. 13,974 మత్స్యకార కుటుంబాలు, 8,260 చేనేత కుటుంబాలు నష్టాన్ని చవిచూచాయన్నారు. 13,260 హెక్టార్లలో వ్యవ సాయ పంటలు దెబ్బతిన్నాయని చెప్పారు. 18,768 మంది రైతులకు రూ.31.21కోట్లు నష్టం వాటిల్లిందన్నారు. ఉద్యాన పంటలకు రూ.3.01 కోట్లు నష్టం వచ్చిందన్నారు. జల వనరులశాఖకు చెందిన చెరువులు, పంట కాల్వలు 365 ప్రాంతాలలో దెబ్బతినడంతో రూ.53.04కోట్లు నష్టం వచ్చింద న్నారు. గ్రామీణ ప్రాంతాలలో 76 రహదారులు 147.86 కిలోమీటర్ల మేర దెబ్బతినగా, పంచాయతీరాజ్‌కు రూ.76 కోట్లు నష్టం వాటిల్లిందన్నారు. 147.86 కిలో కిలోమీటర్ల మేర ఆర్ అండ్ బి రహదారులు దెబ్బతిన్నాయని, రూ.139 కోట్లు నష్టపోయామన్నారు. మిగిలిన అంశాలోనూ దెబ్బతిన్నట్లు వివరించారు. తాత్కాలిక పద్ధతిలో పునరుద్ధరణకు ప్రాథమికంగా అంచనాలు వేశామన్నారు. శాశ్వత ప్రాతిపదికన కల్వర్టులు, రహదారులు, చెరువులు, కాల్వలు పునరుద్ధరించా లంటే అధిక నిధులు అవుతాయని కేంద్ర బృందానికి కలెక్టర్ విన్నవించారు. నష్టపోయిన బాపట్ల జిల్లాను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.బృందం వెంట అనుబంధ శాఖల జిల్లా అధికారులు, చీరాల, బాపట్ల ఆర్డీవోలు టి.చంద్రశేఖర్, పి.గ్లోరియా తదితరులు ఉన్నారు.

## వ్యాపారవేత్తలకు మరింత ప్రోత్సాహం

**మొదటి పేజీ తరువాయి** పర్యాటక రంగం ఎంతో వేగవంతంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని అన్నారు. వేటపాలెం మండలం నాయినిపల్లి గ్రామంలో 23 ఎకరాల విస్తీర్ణంలో చేనేతటెక్స్ టైల్స్ శంకుస్థాపన చేయడం జరిగిందని, టెండర్లు కూడా పిలవడం జరిగిందని త్వరలో పనులు ప్రారంభించడానికి తీసుకుంటామని చెప్పారు. సమాజం అభివృద్ధి చెందాలంటే పిల్లలను ఆడ మగ అనే తేడాలు లేకుండా అందరిని సమానంగా చదివించాలని చెప్పారు. చదువుకంటే వినూత్నంగా ఆలోచించి అభివృద్ధి చెందుతారని చెప్పారు. జిల్లాలో త్వరలో జాబ్ మేళా నిర్వహించి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చీరాల శాసనసభ్యులు ఎం.ఎం.కొండయ్య మాట్లాడుతూ చీరాల నియోజకవర్గంలో చేనేత కార్మికులను ఆదుకోవడానికి సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు చేనేత టెక్స్ టైల్స్ పార్కును మంజూరు చేశారని అన్నారు. చీరాలలో తయారైన కుప్పడం వస్త్రాలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిందని అన్నారు. వేటపాలెం మండలం నాయినిపల్లిలో 23 ఎకరాల విస్తీర్ణంలో 8.5 కోట్లతో చేనేత టెక్స్‌టైల్స్ పార్కు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. చీరాల నియోజకవర్గంలో చేనేత టెక్స్ టైల్స్ పార్కు ఏర్పాటు



చేయడం వల్ల 3వేల మందికి ప్రత్యక్షంగా 5 వేల మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. చీరాలలో ఆటోనగర్ 400 మందికి ఏ.పి.ఐ.ఐ.సీ ద్వారా ప్లాట్లు కేటాయించడానికి చర్యలు తీసుక ుంటామని చెప్పారు. నాయినిపల్లి రాజీవ్‌నగర్ స్వగృహ కాలనీలో 530 మందికి గృహాలు మంజూరు చేశామని చెప్పారు. స్మశాన భూమికి అవసరమైన స్థలాన్ని కేటాయించ డానికి త్వరలో చర్యలు తీసుకుంటామని చెప్పారు.చీరాలకు క్రిటికల్ కేర్ యూనిట్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం 23.75 లక్షలరూపాయలు మంజూరు చేసిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆప్కో చైర్మన్ సజ్జా హేమలత, జాయింట్ కలెక్టర్ భావన, ఏ.పీ.ఐ.ఐ.సీ జోనల్ మేనేజర్ నరసింహా రావు, చేనేత జౌళి శాఖ ఏ.డి రఘు నందన్, చీరాల రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్, వేటపాలెం ఎంపీడీఓ రాజేష్, తహసిల్దార్ గీతా, చీరాల మున్సిపల్ చైర్మన్ మించాల సాంబ శివరావు, చీరాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కవర్తపు జనార్ధన్, నాసిక వీరభద్రరావు, బుచ్చేశ్వ రరావు,గుత్తి రామాంజ నేయులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల సముదాయం.. యువతకు ఉపాధి అవకాశం





అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: అమృ తలూరు మండలం గోవాడ గ్రామంలో రూ 12.00 కోట్ల వ్యయంతో ఏడు ఎకరాల విస్తీర్ణంలో నిర్మిం చనున్న సముదాయంలో యువతకు ఉపాధి అవకా శాలు మెండుగా ఉంటాయని రాష్ట్ర మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు.మంగళవారం అమృత లూరు మండలం గోవాడ గ్రామం-శివాలయం (కాకతీయ సేవా సమి తి దగ్గర)వద్ద,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూక్ష్మ, చిన్న,మధ్యతరహా పరిశ్రమలు) విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న కాంప్లెక్స్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. సుమారు 6.86 ఎకరాల విస్తీర్ణంలో,దాదాపు రూ 12.00 కోట్ల వ్యయంతో నిర్మించబడనున్న ఈ పరిశ్రమ సముదాయ నిర్మాణ పనులకు వేమూరు శాసన సభ్యులు ఆనంద బాబు శంకుస్థాపన చేశా రు.ఈ సందర్భంలో వేమూరు నియోజకవర్గంలోని కూటమి నాయకులు,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఆనందబాబు మాట్లాడుతూ ఈ పరిశ్రమ సముదాయం పూర్తి స్థాయిలో సిద్ధమ య్యాక స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కలగడంతో పాటు,ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుందని ఆనంద బాబు తెలిపారు. వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి, పలువురు తెలుగుదేశం,జనసేన పార్టీల నాయకులు, పలువురు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## 'మనో బంధు' ఫౌండేషన్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎస్పీ

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్:మానసిక రుగ్మతలతో బాధపడుతూ వీధుల్లో నిరాశ్రయులుగా సంచరించే వారిని గుర్తించి, వారికి వైద్య సేవలు అందించి, అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగించే సేవా కార్యక్రమాన్ని 'మనో బంధు' స్వచ్ఛంద సేవా సంస్థ చేపట్టడం అభినందనీయమని జిల్లా ఎస్పీ శ్రీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ గారు పేర్కొన్నారు. అక్టోబర్ 23 నుండి నవంబర్ 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా మానసిక రుగ్మతలతో బాధపడుతున్న వ్యక్తుల కోసం 'మనో బంధు' సంస్థ నిర్వహించనున్న రెస్క్యూ డ్రైవ్‌కు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్పీ ఉమా మహేశ్వర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఉమా మహేశ్వర్ మాట్లాడుతూ మానసిక సమస్యలతో బాధపడే నిరాశ్రయులను గుర్తించి వారికి సహాయం అందించడంలో 'మనో బంధు' సంస్థ చేస్తున్న కృషి ఎంతో ప్రేరణాత్మకమైనదన్నారు. రోడ్ల పక్కన, పబ్లిక్ ప్రదేశాల్లో తిరుగుతున్న మానసిక రుగ్మతల బాధితులను గుర్తించి వారికి వీలైనంత త్వరగా సహాయం అందించడానికి పోలీసు అధికారులు, సిబ్బంది కూడా సహకరిస్తారని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇలాంటి మానసిక ఇలాంటి వారిని రక్షించడం, వారికి తగిన వైద్య సేవలు, ఆహారం, వసతి కల్పించడం, చివరికి వారి కుటుంబాలతో తిరిగి కలపడం ఎంతో మానవతా సేవ అని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో 'మనో బంధు' ప్రతినిధులు బాల సురేష్, నారాయణ, రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మెన్ బి.ఎస్. నారాయణ భట్, 'ఫోరం ఫర్ బెటర్ బాపట్ల' కన్వీనర్ డాక్టర్ పి.సి. సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌ను కలిసిన వెంకట్రావు, ఓబయ్య




దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోనే విభిన్న ప్రతిభావంతుల సమస్యలు పరిష్కరించాలని విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సందు వెంకటరావు దర్శి నియోజకవర్గ అధ్యక్షులు పూసల ఓబయ్య మంత్రి లోకేష్‌ను కోరారు. టిడిపి కేంద్ర కార్యాలయంలో విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ 72వ రోజు ప్రజా దర్బార్ నిర్వహించారు. మంత్రి లోకేష్‌ను వెంకట్రావు ఓబయ్య కలసి సమస్యలతో కూడిన అనంత పత్రాన్ని అందజేశారు వికలాంగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు.

## నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది: శిద్దా సుధీర్




ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సేవా సంఘానికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ప్రముఖ పారిశ్రామి కవేత్త శిద్దా సుధీర్ కుమార్ అన్నారు. ఒంగోలు తన కార్యాలయంలో ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర కన్వీనర్ సిహెచ్ రవికుమార్, కో కన్వీనర్ చక్కా వెంకట కేశవ రావు, జిల్లా ఆర్యవైశ్య జర్నలిస్టులు, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం వారు మర్యాద పూర్వకంగా కలిసి గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సేవా ఏర్పాటు చేయడం ఒక నూతన అధ్యయమని కొనియాడారు. ఈ సంఘం ఏర్పాటుకు కృషిచేసిన రాష్ట్ర కన్వీనర్ సిహెచ్ రవికుమార్ను అభినందించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలకు తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు, సేవా రాష్ట్ర అధ్యక్షులు పెనుగొండ శ్రీనివాసులు, గౌరవ సలహాదారులు జలదంకి వెంకటకృష్ణారావు, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి మువ్వల శ్రీనివాసులు, కోశాధికారి రావి కింద లక్ష్మీనంసింహం, జెమిలి నాగేశ్వరరావు, సీనియర్ పాత్రికేయులు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్‌ఎంఈ పార్కుకు శంకుస్థాపన




నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం లోని ఎం ఎస్ ఎం ఈ పార్క్ ఏర్పాటు శుభపరిణా యమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా మం గళవారం నిజాంపట్నంలోని మూడవ సచివాలయ ంలో ఏర్పాటు చేసిన శంకుస్థాపన విజువాల్ కార్య క్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసం గిస్తూ ఈ పార్కు వల్ల యువతకు ఉపాధి, ఉద్యో గాలు, కల్పించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు మంత్రి లోకేష్ దేశ విదేశాలు తిరిగి పరిశ్రమలు, పెట్టుబడులు, తీసుకు వస్తున్నార న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈరో జు ప్రకాశం జిల్లా కనిగిరిలో ఎం ఎస్ ఎం ఈ పార్కుకు రూ 7 కోట్లు పెట్టుబడులతో శంకుస్థాపన చేయనున్న సందర్భముగా అదే రోజు రాష్ట్రవ్యాప్తం గా ఎం ఎస్ ఎం ఈ పార్కులకు శంకు స్థాపనను లలో భాగంగా రేపల్లె నియోజకవర్గంలోనే నిజాం పట్నం లో నాలుగు ఎకరాలలో 81 షాపింగ్ కాం ప్లెక్స్ నిర్మించి అందులో యువతకు ఉపాధి కల్పించే దిశగా ఏర్పాటు చేయటం జరుగుతుం దన్నారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మరియు రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్ర మంలో తాసిల్దార్ ఎం. శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎన్. నాగలక్ష్మి, కృష్ణా డెల్టా నీటి సంఘం అధ్యక్షులు పి. మురళీధర్ రావు, చెరుకుపల్లి టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు తాత ఏడుకొండలు, ఎంపీపీ ఎం. విజయనిర్మల హరినాథ్ బాబు, జడ్పిటిసి సభ్యులు ఎన్. సుబ్బయ్య, అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బి. రామకృష్ణ, కూచినపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఓ. వెంకట్ యాదవ్ రేపల్లె తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము, నిజాంపట్నం, కూచినపూడి, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘల అధ్యక్షులు నరేష్ యాదవ్, డి. వెంకటేశ్వరరావు (డివిఆర్), కేసన రామకృష్ణ, ఖాదర్ బాబు, డి టి సి ఎం రామకృష్ణ, ఏపీ ఐఐసి జెడ్ ఎం, ఎం ఎల్ నరసింహారావు, అధికారులు, నాయకులు, యువత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే మాలకొండయ్యకు జనసేన నేతల అభినందనలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: చీరాల నియోజకవర్గంలోని చల్లారెడ్డి పాలెం పంచాయతీ చేనేతపూరి కాలనీలో 21.7 ఎకరాల విస్తీర్ణంలో ఎంఎస్‌ఎంఈ చేనేత పార్కు ఇటీవల ఘనంగా ప్రారంభించారు. ఈ పార్క్ ద్వారా స్థానిక చేనేత కళాకారుల జీవన ప్రమాణాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య కృషి చేస్తున్నారు.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఎన్డీఏ కూటమి నాయకులు ఎమ్మెల్యే మాలకొండయ్యకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. చీరాల అభివృద్ధి దిశగా ఆయన చేస్తున్న ప్రయత్నాలు ప్రశంసనీయం అని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ చీరాల నాయకులు ఆర్.కే. నాయుడు, చేనేత వికాస విభాగ అధ్యక్షులు బుద్ధి శ్రీహర్ష, పట్టణ నాయకులు తోట అశోక్ చక్రవర్తి, చీరాల ఐటీ కోఆర్డినేటర్ భూపతి మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. చేనేత రంగం అభివృద్ధికి ఎమ్మెల్యే తీసుకుంటున్న చర్యలకు వారు మద్దతు తెలిపి, భవిష్యత్తులో కూడా చీరాల చేనేత కళాకారుల శ్రేయస్సు కోసం ఇలాంటి ప్రాజెక్టులు కొనసాగాలని ఆకాంక్షించారు.



## రాతి ముఖ మండపానికి విరాళం

అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని సింగరకొండ క్షేత్రంలో కొలువై ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం నందు పాలకవర్గ సభ్యులైన దూళిపాళ్ల వెంకటరత్నం భర్త నాగేశ్వరరావు దేవస్థాన రాతి ముఖ మండపానికి రూ. 1,01,116 నగదును చైర్మన్ చుండూరి మురళి సుధాకర్ రావు సమక్షంలో దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ మదమంచి తిమ్మనాయుడుకి విరాళం అందించారు. ఈ కార్యక్రమానికి పాలకవర్గ సభ్యులైన నూతి ప్రసాదు మరియు వెంకటరత్నం కుమార్తెలు శైలజ అనురాధ ,కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు . ఆలయ అర్చకులు పూజ కార్యక్రమం ముగిసిన తర్వాత వారిని సన్మానించి స్వామివారి పటం అందజేశారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన బుర్రా

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని అలగాయపాలెంలో ప్రమాద బాధితులు రావినూతల ఎలమందమ్మ,రావినూతల నాగమ్మలను, రావినూతల మరియమ్మ, చెరుకూరి లక్ష్మి, చెరుకూరి సునంద, గోచిపాతల శిరీష కుటుంబాలను కందుకూరు నియోజక వర్గ వైయస్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ మంగళవారం పరామర్శించారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ పర్యటన సందర్భంగా జరిగిన ప్రమాదంలో గాయపడి హాస్పటల్ నుంచి ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న బాధిత కుటుంబాలను పరామర్శించి మనోధైర్యంతో ఉండాలని చెప్పారు. ఆయన వెంట మం డల పార్టీ అధ్యక్షుడు నన్నం పోతురాజు, సయ్యద్ దస్త గిరి, గణేశం గంగిరెడ్డి, ముప్పవరపు కిషోర్, సన్నెబోయిన సుధాకర్, షేక్ రహీం ఉన్నారు.

## సెంట్రింగ్ పని చేస్తూ కూలీ మృతి



ఇంకోల్లు, మేజర్‌న్యూస్: ఇంకోల్లు మండలం లోని ఇడుపులపాడు గ్రామంలో దురదృష్టకర సంఘటన చోటుచేసుకుంది. నిర్మాణంలో ఉన్న ఇంటిలో సెంట్రింగ్ పని చేస్తూ ప్రమాదవశాత్తు పైను ంచి కిందపడడంతో స్థానిక కార్మికుడు సూర్యనారాయణ గుంజి తీవ్రంగా గాయపడ్డాడు. సెంట్రింగ్ చెక్కలు ఊడదీసే క్రమంలో ఈ ప్రమాదం జరిగి నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. సహచరులు గాయపడిన సూర్యనా రాయ ణను వెంటనే ఆసుపత్రికి తరలించగా, మార్గమధ్యంలోనే ఆయన మృతి చెం దినట్లు సమాచారం.సూచనా మేరకు ఇంకోల్లు పోలీస్ స్టేషన్ ఎస్సై సురేష్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.






# డ్వామాకు అవార్డుల పంట

- జాతీయ స్థాయిలో ప్రకాశం జిల్లాకు గుర్తింపు
- పిడి జోసఫ్‌కుమార్ సారథ్యంలో మెరుగైన ఫలితాలు
- ప్రభుత్వ మార్గదర్శకాలు, కలెక్టర్ ఆదేశాలతో పనుల్లో పురోగతి
- రెండో జాతీయ ఉత్తమ నీటి పురస్కార అవార్డుకు ఎంపికైన 'మురుగమ్మి గ్రామం'
- పంచాయతీ పరిధిలో సహజ వనరులతో నీటిని ఒడిసి పట్టడం
- భూగర్భ జల మట్టాల పెంపునకు ఉత్తమమైన పద్ధతులు
- 18న న్యూ ఢిల్లీలో రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డు ప్రదానం
- జిల్లాలో మారెళ్ల, తువ్వపాడు వాటర్ షెడ్లకు 'జనభగీధారి' అవార్డులు
- కేంద్రమంత్రుల చేతులమీదుగా అవార్డులను అందుకున్న డ్వామా అధికారులు
- సమిష్టి కృషితోనే జాతీయ స్థాయిలో అవార్డులు: పిడి జోసఫ్‌కుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లాకు జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. జిల్లా నీటి యాజమాన్య సంస్థ పని తీరు జాతీయ స్థాయిలో భేష్ అనిపించింది. వెనుకబడిన ప్రకాశం జిల్లా పేరు జాతీయ స్థాయిలో అందలం ఎక్కింది. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు, లక్ష్యాలను అనుసరించడంలో జిల్లా డ్వామా పిడి జోషఫ్ కుమార్ తనదైన ప్రత్యేకతను చాటారు. జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఆదేశాలు, సూచనలతో పనుల్లో పురోగతిని, మెరుగైన ఫలితాలను సాధించారు. కష్టానికి ప్రతిఫలంగా ప్రకాశం జిల్లా పేరు జాతీయ స్థాయికి ఎక్కింది. డ్వామా ఉత్తమ సేవలకు జాతీయ స్థాయిలో జిల్లాకు అవార్డుల పంట పడింది.

### ఎంపికైన 'మురుగమ్మి పంచాయితీ'

జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతమైన కనిగిరి నియోజకవర్గ పరిధిలోని మురుగమ్మి గ్రామ పంచాయితీ ఉత్తమ జల పంచాయితీ అవార్డుకి ఎంపికైయ్యింది. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ, జలవనరుల శాఖ ఆధ్వర్యంలో 6వ జాతీయ ఉత్తమ జల పంచాయితీ అవార్డుకి ఎంపికపై ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మురుగమ్మి గ్రామ పంచాయితీ ఎంపిక కావటం జిల్లాకి కీర్తి కిరీటం లాంటిది. జిల్లా నీటియాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో వాటర్ షెడ్ విభాగం వారు మురుగమ్మి గ్రామ పంచాయితీలో వాటర్ షెడ్ నిధులు, ఇతర డిపార్ట్ మెంట్లు భాగస్వామ్యంతో ఉత్తమ నీటి యాజమాన్య పద్ధతులు పాటించటం జరిగింది. అందులో భాగంగా రైడ్జి టు వాలీ విధానంలో వివిధ రకాలైన సహజవనరుల యాజమాన్యపు పనులు చేసి వర్షపు నీటిని ఒడిసి పట్టడంలో, భూగర్భ జల మట్టాలను పెంపొందించటంలో ఉత్తమ పద్ధతులను పాటించారు. ఇందులో భాగంగా ఖండిత కందకాల పనులు, చిన్న ఊట కుంటలు, పెద్ద ఊట కుంటలు, దగౌట్ పాండ్స్, అమృత్ సరోవర్లు, పూడిక తీత పనులు చేయుట ద్వారా దాదాపుగా 8.21 లక్షల క్యూబిక్ మీటర్ల నీటిని నిలువ చేయటం జరిగింది. ఇందుకు గాను 51 పనులకు దాదాపుగా రూ 97 లక్షల నిధులు ఖర్చు చేశారు. ఆ పనులను కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని బృందం సమగ్రంగా తనిఖీ చేసింది. జాతీయ స్థాయిలో రెండవ జాతీయ ఉత్తమ నీటి పురస్కార అవార్డుకి ఎంపిక చేసింది.







### 18న రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డు ప్రదానం

ఈనెల 18వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదగా రెండో జాతీయ ఉత్తమ నీటి పురస్కార అవార్డును అందుకోనున్నారు. విగ్యాన్ భవన్, న్యూఢిల్లీలో ఒక ట్రోఫీ, ప్రశంసా పత్రం, రూ 1.5 లక్షల నగదు బహుమతి అందజేయనున్నారు. ఈ అవార్డును అందుకునేందుకు జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, డ్వామా పిడి జోషఫ్ కుమార్, మురుగమ్మి గ్రామ సర్పంచ్‌లు వెళ్లనున్నారు.

### రెండు 'జనభగీధారి' అవార్డులను అందుకున్న డ్వామా అధికారులు

జిల్లా డ్వామా పర్యవేక్షణలో జరుగుతున్న వాటర్ షెడ్ నిర్మాణాల్లో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు గాను ప్రకాశం జిల్లాకు రెండు అవార్డులు లభించాయి. మారెళ్ళ, తువ్వపాడు వాటర్ షెడ్లకు గాను జనభగీధారి అవార్డులను మంగళవారం గుంటూరు సందస్సులో కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ పెద్దల చేతుల మీదగా జిల్లా డ్వామా అడిషనల్ పిడి హనుమంతరావు అందుకున్నారు.

### సమిష్టి కృషితోనే జాతీయ అవార్డులు: డ్వామా పిడి జోసఫ్‌కుమార్



సమిష్టి కృషితోనే ప్రకాశం జిల్లాకు జాతీయ స్థాయిలో అవార్డులు రావడం జరిగిందని డ్వామా పిడి జోషఫ్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశాలు, సూచనలు తుచా తప్పకుండా పాటిస్తూ పనుల్లో ఉత్తమ ఫలితాలు సాధించామని ఆనందం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో అవార్డులు రావడానికి సహకారం అందించిన రాష్ట్ర ప్రభుత్వం, గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు, కలెక్టర్, శాసనసభ్యుల సహకారం మరవలేనిదని పేర్కొన్నారు. పనుల్లో పురోగతి పెంచి ప్రభుత్వానికి, జిల్లాకు మంచి పేరు తీసుకొస్తామని తెలిపారు.

# ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కూటమి పెద్దపీట

## మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



టంగుటూరు, మేజర్‌న్యూస్: ముస్లిం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ మైనార్టీ వర్గాలకు ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిలబెట్టుకున్నారు. 18 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ముస్లింలు సంక్షేమంతో పాటు, అభివృద్ధి ఫలాలను అందుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 5 వేల మంది ఇమామ్ మౌజమ్ రూ.90 కోట్లు కేటాయించాం. రూ.45 కోట్లు ఇమామ్, మౌజమ్‌లకు అందజేశాం. ఎన్నికల ముందు చెప్పిన విధంగా ఏపీజే అబ్దుల్ కలాం ఓవర్సీస్ పథకానికి రూ.20 కోట్లు విడుదల చేశాం, ఉర్దూ అకాడమికి రూ.10.8 కోట్లు కేటాయించాం. బడ్జెట్ లో రూ.5,434 కోట్లు ఒక్క ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. మైనార్టీ సబ్ ప్లాన్ కు రూ.2,512 కోట్లు ఇచ్చి వారి అభివృద్ధికి బాటలు వేస్తున్నాం. పీఎం జన్ వికాస్ పథకం ద్వారా రూ.560 కోట్లు, ముస్లిం మైనార్టీల స్వయం ఉపాధి, ఆర్థిక భరోసాకు 173.57 కోట్లు కేటాయించింది. ఎన్నికల్లో మైనార్టీలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోంది. మసీదులు, స్మశానాలకు భారీగా నిధులు కేటాయించింది. షాదీ ఖానాల కమ్యూనిటీ నిర్మాణానికి రూ. 2.90 కోట్లు నిధులు విడుదల చేశాం. మైనార్టీ పథకాల అమలుకు రూ.104 కోట్లు ఖర్చు చేస్తున్నాం. నేషనల్ మైనార్టీ డెవలప్ మెంట్ కార్పొరేషన్ కింద రూ.300 కోట్లు రుణాలు ఇస్తున్నాం. విజయవాడ సమీపంలో హజ్ భవన్, కడపలో హజ్ హౌస్ పూర్తికి చర్యలు తీసుకున్నాం.నెల్లూరులో బారా షాహీద్ రొట్టెల పండుగ నిర్వహణకు కూటమి ప్రభుత్వం రూ.10 కోట్లు ప్రత్యేక నిధులు కేటాయించి మౌలిక వసతుల కోసం ఖర్చు చేసింది.నూర్ బాషా/దూదేకుల కులస్తుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ. 100 కోట్లతో నూర్ బాషా కార్పొరేషన్ ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ముస్లిం మైనార్టీల ద్రోహి జగన్ రెడ్డిలి అధికారంలో ఉండగానే ఇమామ్ మౌజమ్ లకు గౌరవ వేతనం నిలిపివేసిన జగన్ రెడ్డి... మసీదుల నిర్వహణను గాలికొదిలేశాడని దుయ్యబట్టారు. ముస్లింలకు ఆత్మరక్షణకు కూడా వైసీపీ హయాంలో కరువైందని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# తుపానుతో దెబ్బతిన్న రోడ్లు, వంతెనలు

## దెబ్బతిన్న పంటనష్ట వివరాలను సీఎం దృష్టికి తీసుకెళ్లిన గొట్టిపాటి లక్ష్మి
## గొట్టిపాటి లక్ష్మి సేవలను అభినందించిన సీఎం చంద్రబాబు



దర్శి, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్‌తో దర్శి నియోజకవర్గంలోని దెబ్బతిన్న పంటల వివరాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తీసుకెళ్లారు కనిగిరి పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబును డాక్టర్ లక్ష్మీ దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో దెబ్బతిన్న పంట నష్ట వివరాలను అదేవిధంగా రోడ్డు బ్రిడ్జిలు దెబ్బతిన్నాయని సీఎం దృష్టికి డాక్టర్ లక్ష్మీ దంపతులు తీసుకెళ్లారు ముండ్లమూరు చిలకలేరు వాగుపై గల బ్రిడ్జి తాళ్లూరు విఠలపురం మధ్యలో గల దోర్నపాగు బ్రిడ్జిపై నుండి వరద నీరు ప్రవహించిందని దీంతో రాకపోకలు నిలిచిపోయాయని ఆమె సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దర్శి పట్టణంలో కాటేరు వాగుపై బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఆమె కోరారు. కురిచేడు మండలంలోని ముష్టల గంగవరం సమీపంలో దెబ్బతిన్న బ్రిడ్జి గురించి సీఎం చంద్రబాబు దృష్టికి డాక్టర్ లక్ష్మి తీసుకెళ్లారు. తుఫాన్ కారణంగా పగిలిన పత్తి తడిసిపోయి మొలకెత్తిందని, మొక్కజొన్న, కొన్ని గ్రామాలలో వరి,మిరప పంటలు దెబ్బతిన్నాయని ఆమె సీఎం దృష్టికి తీసుకెళ్లారు. సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకుందాం అని దెబ్బతిన్న రోడ్లు నిధులు కేటాయిస్తాన్నారని ఆమె తెలిపారు. తుఫాన్ కారణంగా డాక్టర్ లక్ష్మీదంపతులు సేవలను చంద్రబాబు అభినందించారు టెక్నాలజీ ఉపయోగించుకొని ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేశారని చంద్రబాబు అన్నారు.

# ఆకురాతి రామచంద్రరావుకు ఘన సన్మానం



రేపల్లె, మేజర్‌న్యూస్: విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి మున్సిపల్ కమిషనర్ గా పదోన్నతి పై రాజాం మున్సిపాలిటీకి వెళ్లుతున్న రేపల్లె పురపాలక శానిటరీ ఇన్స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు ను రేపల్లె మున్సిపల్ కార్మికులు (ఏఐటీయుసి) సిబ్బంది, ఉద్యోగులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఏఐటీయూసీ నాయకులు ఘనంగా సత్కరించారు. మంగళవారం స్థానిక పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో రామచంద్రరావుకు అభినందన సభ సత్కార కార్యక్రమం జరిగింది. అభినందన సభకు రేపల్లె పట్టణ సిపిఐ సీనియర్ నాయకుడు కన్నెగంటి రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు మాట్లాడుతూ విధినిర్వహణలో రామచంద్ర రావు ఇన్స్పెక్టర్గా అంకితభావంతో పనిచేసే రేపల్లె పట్టణ అభివృద్ధికి బాగా పనిచేశారన్నారు. తనకు చేదోడు వాదోడుగా ఉంటూ పారిశుధ్యం పట్టణంలో మెరుగుపరచడంలో రామచంద్రరావు వృత్తి ధర్మంలో తన వంతు పట్టణ ప్రజలకు సేవలు అందించారన్నారు. ఏఐటీయూసీ సీనియర్ నాయకులు కన్నెగంటి రమేష్ మాట్లాడుతూ పారిశుధ్య అధికారిగా అనతి కాలంలోనే పట్నంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడంలో రామచంద్ర రావు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే ప్రజల మన్ననలు పొందారన్నారు. రేపల్లె మున్సిపాలిటీలో గతంలో పనిచేసిన శానిటరీ ఇన్స్పెక్టర్లకు అంత గుర్తింపు రాలేదని రామచంద్రరావు పట్టణంలో ఇన్స్పెక్టర్గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పరిసరాలు పరిశుభ్రత లక్ష్యంగా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో సభలో సమావేశాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తూ విధులు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా మహిళా కార్యదర్శి సింగం వాణిశ్రీ, ఏటిసి రేపల్లె ఏరియా నాయకులు కొన శ్రీను, పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ పై కిషోర్ బాబు, ఎన్జీవో యూనిట్ అధ్యక్షులు అంకమ్మరావు, రేపల్లె లైన్స్ క్లబ్ అధ్యక్షులు జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, రేపల్లె మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సుగ్గుల సుదర్శనం, ఏఐటీయుసి పట్టణ అధ్యక్షులు కొన శ్రీనివాసరావు, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పడమటి భిక్షాలు, మొహిద్దీన్, ఏపీ ఎన్జీవోస్ కార్యదర్శి గంగాధర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ సిరంశెట్టి శ్రీనివాసరావు, రేపల్లె సానిటరీ ఇన్స్పెక్టర్ సురేంద్ర కుమార్, సచివాలయ సిబ్బంది, ప్రజారోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆగిపోయిన మెడికల్ కాలేజీని సందర్శించిన కుటమి నాయకులు

బాపట్ల, మేజర్‌న్యూస్: ఈ సందర్భంగా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు బంగారు బాబు మంగళవారం మాట్లాడుతూ పి పి పి విధానాన్ని వ్యతిరేకిస్తూ వైసిపి నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను, కోటి సంతకాల స్వీకరణతో ప్రజలను మోసం చేసే విధానానికి నాంది పలికారని వాటిని ఎవరు కూడా నమ్మవద్దని ఆయన అన్నారు.పులివెందులలో మెడికల్ కాలేజ్ నిర్మాణం 90% పూర్తయితే, బాపట్ల మెడికల్ కాలేజ్ మాత్రం 10% కూడా పూర్తి అవ్వలేదు, ఇక్కడ మాత్రం జిల్లా వైసిపి పార్టీ కార్యాలయం ప్యాలెస్ మరిపించేలాగా పూర్తి అవ్వటంలో వారి అంతర్యం ఏమిటి అనేది ప్రజలే అర్థం చేసుకోవాలా అని ఆయన అన్నారు.పిపిపి విధానం వల్ల సామాన్య ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందుతాయని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని, న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్, మందపాటి ఆంధ్రయ్య, టిడిపి బిజెపి పట్టణ నాయకులు పాల్గొన్నారు.



## వరిలో నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలి

నగరం, మేజర్‌న్యూస్: వరి పంట ఈనిన దశ, పూత, గింజ, పాలు పోసుకునే దశలో ఉన్నందున నీటి ఆవశ్యకత ప్రధానంగా ఉంటుందని, రైతులు నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలని రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ. లక్ష్మి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఏలేటిపాలెం రైతు సేవా కేంద్రం పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని మాట్లాడుతూ పంట దశను బట్టి సస్యరక్షణ చర్యలు పాటించాలన్నారు. స్థానిక మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మాత్రమే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అమ్ముకోవాలని సూచించారు. అనంతరం క్షేత్ర సందర్శన చేసి రైతులకు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి కె. నాగశ్రీనివాసరావు, గ్రామ ఉద్యాన వన సహాయకురాలు బి. జయవర్ధిని, గ్రామ వ్యవసాయ సహాయకుడు పి. చైతన్య, రైతులు పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత ఫర్టిలిటీ క్యాంపు



రేపల్లే, మేజర్‌న్యూస్: రాబోయే సంవత్సరం లో విశ్వేశ్వరం గ్రామం లో అందరి పాడి రైతులకు పెయ్యాదూడలు వుండే విధంగా చూడాలని బస్సు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ బెల్లంకొండ నాంచారయ్య సూచించారు. మంగళవారం మండలం విశ్వేశ్వరం గ్రామం లో రాష్ట్రీయ గోకుల్ మిషన్ లో భాగంగా ఏపీ ఎల్ డి ఏ వారి సహకారం తో మండల పశువైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత ఫర్టిలిటీ (గైనిక్ ) క్యాంపు ను సహాయ సంచాలకులు డాక్టర్ బెల్లంకొండ ప్రారంభించి మాట్లాడుతూ పాడిరైతులకు సంబందించి 94 పశువులను పరీక్షించి అందులో గర్భ కోశా (గైనిక్) సంబంధిత కేసు లు 52 పశువులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. విశ్వేశ్వరం గ్రామం లో వున్నా తిరగకట్టే పశువులను డేటా సేకరించి ఈ క్యాంపు లో వాటికి ప్రోగ్రాం లోకి తీసుకువచ్చి ప్రతి నెల క్యాంపు పెట్టి తిరగకట్టే పశువులును చూడి కట్టే విదంగా చూడటం ఎదకు వచ్చిన ప్రతి పశువుకు లింగ నిర్ధారిత వీర్యం (పెయ్యాదూడలు సెమెన్ )మాత్రమే చెయ్యాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరి. బాల భాస్కర్, నిజాంపట్నం పశువైద్యాధికారి డాక్టర్ కరీముల్లా, తుమ్మల పశువైద్యాధికారి డాక్టర్ మీనాక్షి దేవి, కూచినపూడి పశువైద్యాధికారి డాక్టర్ హేమ ప్రియా ,దేవద్రన్, ఏ హెచ్ ఏ లు లు వంశీ,సత్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సైబర్ నేరాల పట్ల అవగాహన



వేటపాలెం మేజర్‌న్యూస్: బాపట్ల ఎస్.పి. బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, చీరాల డీఎస్పీ మోయిన్ సూచనలతో చీరాల సబ్‌డివిజన్ శక్తి బృందం ఆమోదగిరిపట్నం జెడ్పీ హైస్కూల్లో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించింది.ఎస్.ఐ. ఏ. హరిబాబు మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియాలో అప్రమత్తంగా ఉండాలని, ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దని సూచించారు. శక్తి యాప్ మహిళలకు రక్షణ కవచమని, ప్రతి మహిళ డౌన్‌లోడ్ చేసుకోవాలని చెప్పారు. ఆపదలో ఉన్నవారు శక్తి వాట్సాప్ నంబర్ 79934 85111 ద్వారా పోలీసులను సంప్రదించవచ్చన్నారు.గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై డెమో నిర్వహించి విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లు 100, 112, 1098, 181, 1972 వివరించారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఎం. మెడబలిమి శేఖరరావు, శక్తి బృంద సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## వరి పొలాల్లో మానిపండు తెగులు

రేపల్లే, మేజర్‌న్యూస్: వరి పొలాల్లో మానిపండు తెగులు అక్కడక్కడ సోకిందని మండల వ్యవసాయ శాఖ అధికారి మహేష్ బాబు సూచించారు. మంగళవారం మండలంలోని అరవపల్లి నల్లూరు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏ ఓ మాట్లాడుతూ వరి పొలాల్లో మానిపండు నివారణ కోసం కాపర్ ఆక్సీ క్లోరైడ్ లీటర్ నీటికి 2.5 గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేయాలని సూచించారు. రైతులకు వివిధ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు ముఖ్యంగా రైతులు విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలని అట్లు కానటువంటి వారు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఇంకా 3500 మంది రైతులు మండలంలో పెండింగ్ ఉన్నారని తెలిపారు అలాగే పిఎం కిసాన్ లో సంబంధించి 185 మంది రైతులను అనర్హులుగా గా రావడం జరిగిందని సంబంధిత రైతులు సరిచూసుకొని వారి వివరాలు రైతు సేవ కేంద్రాల్లో తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సుమంత్ వి ఏ ఏ లక్ష్మణ సాయి ,సుధీర్ రైతులు పాల్గొన్నారు.



## తుపాను బాధితులకు సిఫార్డ్ సంస్థ చేయూత

బాపట్ల, మేజర్‌న్యూస్: సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ ( సిఫార్డ్ ) స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అమెజాన్ – డొనేట్ కార్ట్, హైదరాబాద్ వారి సహకారంతో బాపట్ల మండలం సూర్యలంక తీర ప్రాంతంలో ఉన్న మత్స్యకార మరియు కర్లపాలెం మండలం చింతాయపాలెం రోడ్డు ప్రక్కన నివసిస్తున్న యానాది కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందించడం జరిగినది.ముఖ్య అతిథిగా హాజరైన సిఫార్డ్ డైరెక్టర్ కొమరాబత్తిన రవి ప్రదీప్ మాట్లాడుతూ తుఫాన్ బాధితులకు మా సిఫార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ తరపున నిత్యావసర వస్తువులు అందించడం జరుగుతుందని,తుఫాను ప్రభావిత బాధితులకు మా సంస్థ ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిఫార్డ్ సంస్థ ప్రతినిధులు కోఆర్డినేటర్ బడుగు కిషోర్, మర్రిపల్లి నాగరాజు, రామకృష్ణ,దేవయ్య,మరియు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## అక్షర్ విద్యాభవన్‌లో ఉచిత నేత్ర పరీక్ష శిబిరం

బాపట్ల, మేజర్‌న్యూస్: అక్షర్ విద్యా భవన్ పాఠశాలలో మంగళవారం షణ్ముక నేత్రాలయ సౌజన్యంతో విద్యార్థుల కు ఓ నేత్ర వైద్యులు డా. కార్యంపూడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సిబ్బంది రాజేష్, ఇందిర శ్రమతో ఈ శిబిరం విజయవంతంగా జరిగింది. దాదాపు 30 మంది విద్యార్థుల్లో చూపు సమస్యలు గుర్తించి వారికి తగిన సూచనలు అందించారు. ఈ శిబిరానికి సెంటిస్ ఫార్మాస్యూటికల్ కంపెనీ ప్రాయోజకత్వం వహించింది. సంస్థ ప్రతినిధులు వెంకట నారాయణ, జగదీశ్ పాల్గొని విద్యార్థుల ఉత్సాహాన్ని అభినందించారు. కార్యక్రమంలో భాగంగా కంపెనీ చిత్రలేఖనం పోటీలు నిర్వహించగా విజేతలకు బహుమతులు అందజేశారు. డా. వెంకటేశ్వర్లు కంటి సంరక్షణ, శుభ్రత, వ్యాయామాల ప్రాధాన్యతపై విద్యార్థులకు మార్గ దర్శకత్వం ఇచ్చారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసరాజు ఆయన ను శాలువా, మొమెంటోతో సన్మానించారు. ఈ సందర్భంలో ప్రధానో పాధ్యాయురాలు రత్నమాల, ఉపాధ్యాయురాలు పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యంపై వ్యాపారం చేయొద్దు: గంగసాని



పామూరు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ప్రజా ప్రయోజనాలను తాకట్టు పెట్టి వైద్య రంగాన్ని వ్యాపారంగా మార్చే ప్రయత్నం చేస్తోందని వైయస్ ఆర్సీపీ పామూరు మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి అన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నేడు కనిగిరిలో జరగనున్న ప్రజా ఉద్యమ నిరసన ర్యాలీని విజయవంతం చేయా లని పామూరు మండలం వైఎస్సార్సీపీ అధ్యక్షు లు గంగసాని హుస్సేన్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో నిరసన ర్యాలీ పోస్టర్‌ను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా గంగసాని హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ నేడు ఉదయం 9.30 గంటలకు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఇంటి వద్ద ప్రారంభమయ్యే ర్యాలీ పామూరు బస్టాండ్, చెప్పులబజారు, వైఎస్సార్ రోడ్ మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు సాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయ భాస్కర్ రెడ్డి, షేక్ చాంద్ బాషా, పిరికిటి వెంకట నారాయణ, మిరియం రామారావు, మిరియం పరమేశ్వరరావు, పోతుల రమేష్, తాతపూడి రాము పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# విధులు నిర్వహించకపోతే వేతనం ఆపక తప్పదు





కొమరోలు, మేజర్‌న్యూస్: సచివాలయ సిబ్బంది పై అధికారులు తెలియజేసిన పనులు సక్రమంగా చేయకపోయినా, విధులు నిర్వహించకపోయినా వేతనం ఆపక తప్పదని ఎంపీడీవో ఎస్.సత్యం మంగళవారం నాడు సచివాలయాల పరిధిలో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలోని రాజుపాలెం, సురవారిపల్లి, రెడ్డిచర్ల గ్రామ సచివాలయాలలో మండల సచివాలయ అధికారి జెసిహెచ్ చెన్నారావుతో కలిసి సమీక్ష ను ఏర్పాటు చేయడం జరిగింది.రెడ్డిచర్ల సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించకపోవడం, నిర్దేశించిన పనులను చేయటంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది గమనించి, తీరు మార్చుకోకుండా ఇలానే కొనసాగితే చర్యలు తప్పవని విధులకు గైర్హాజరైన ఇంజనీరింగ్ అసిస్టెంట్ వేతనం ఆపాల్సిందిగా స్థానిక కార్యదర్శికి ఆదేశించడం జరిగింది. ప్రభుత్వం సర్వేలు, సంక్షేమం, నివేదికలు పేరుతో రకరకాల పనులు అప్పగిస్తున్నందున ప్రభుత్వ సిబ్బంది అందరూ కూడా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా, బాధ్యతగా పనిచేయాల్సిన అవసరం ఉంది కావున, ఎవరి బాధ్యతను వాళ్లు విధిగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన కౌశలం, సిటిజన్ ఈకేవైసీ,తల్లికి వందనం, చిన్నారుల బయోమెట్రిక్ నూతన నికరించడం, ఆట్టోట్యవర్ సేవలు, సీడింగ్ ఆఫ్ ఓనర్ ఆధార్, సచివాలయ పాన్ కార్డ్ ఇలా అన్నీ సంక్షేమ పథకాలు వాటికి సంబంధించిన ప్రోగ్రెస్ ను సిబ్బంది అందరితో కలిసి సమీక్షించి వేగవంతం చేయటానికి కావలసిన సూచనలు సలహాలు ఇస్తూ అన్నీ కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. సచివాలయాల్లో హాజరు పట్టి, మూమెంట్ రిజిస్టర్, ఆన్లైన్ అటెండెన్స్, ఇతర రికార్డులను, పరిశీలించి సిబ్బందికి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రాముఖ్యంగా డిడివోలుగా వ్యవహరించే పంచాయతీ కార్యదర్శులు సంబంధించిన సచివాలయ సిబ్బందికి, పై అధికారుల నుండి వచ్చే సమాచారాన్ని కచ్చితంగా తెలియజేస్తూ, సమన్వయంతో బాధ్యతగా పని చేయించాల్సిన అవసరం ఎంతైతే ఉందో, అదే విధంగా పనిచేయని సిబ్బందిపై పై అధికారులకు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యతకూడా అంతేఉందని తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ

## నేడు ప్రజా ఉద్యమం ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ



బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని రథం బజార్ వైయస్సార్సీపి కార్యాలయంలో ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరించిన వైఎస్ఆర్సిపి. సందర్భంగా మంగళవారం కార్యాలయంలో బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మేరుగా నాగార్జున, బాపట్ల మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి, రేపల్లె ఇంచార్జ్ ఈపూరి గణేష్ ఆధ్వర్యంలో ఈ ఆవిష్కరణ జరిగింది. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ టౌన్ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు, ఎంపీపీ హరిబాబు పార్టీ అధ్యక్షులు కొండల్ రెడ్డి వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి వీరారెడ్డి, మాల్యాద్రి, ఇమ్మడిశెట్టి శ్రీను, అడే కేథరిన్ రాజు, రోహిత్ వైయస్సార్సీపి ప్రెసిడెంట్లు జిల్లా నాయకులు విద్యార్థి యువజన నాయకులు బాపట్ల నియోజకవర్గం మండల ఎస్సీ, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్లు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుక

అద్దంకి, మేజర్‌న్యూస్: భారత స్వాతంత్ర్య సమర యోధుడు, తొలి విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుక మంగళవారం స్థానిక పోతురాజు గండిలోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మైనారిటీ నేతలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మైనారిటీలకు అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జబ్బార్, కరిముల్లా, మహబు, మొహిద్దీన్, మాలిక్, రసూల్, వలి, అహ్మద్, ఖాశిం, సలీం, బాషా, సుభాని తదితరులు పాల్గొన్నారు.



## చల్లారెడ్డిపాలెంలో 'పొలం పిలుస్తుంది'

వేటపాలెం, మేజర్‌న్యూస్ : వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెంలో మంగళవారం "పొలం పిలుస్తుంది" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో సరిత, వ్యవసాయ సంచాలకులు రత్నకుమారి ఆధ్వర్యంలో రైతులకు పంటల సంరక్షణ, ఎరువుల యాజమాన్యంపై వివరించారు.ఈ సందర్భంగా వరి పంటలో తలెత్తే తెగుళ్లను గుర్తించే విధానం, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా సమయానుసారంగా ఎరువుల వినియోగం, పంటను నష్టపోకుండా రక్షించుకునే విధానాలపై సూచనలు చేశారు.పరిపాలన అధికారులు రైతులతో చర్చించి, వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## తుఫాన్ బాధితులకు దుప్పట్లు పంపిణీ

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్నగంజాం గ్రామంలోని మహాలక్ష్మి కాలనీ తుఫాన్ బాధితులకు మంగళవారం వంద మందికి దుప్పట్లు పంపిణీ చేయబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని మండల వైస్ ఎంపీపీ తుమ్మల పెంట ప్రసన్న లక్ష్మీ మరియు తోటవారి సత్రం మాజీ చైర్మన్ తుమ్మలపెంట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా తుమ్మలపెంట శ్రీనివాసరావు మాట్లాడుతూ, మోంథా తుఫాన్ తాకిడికి మహాలక్ష్మి కాలనీ వాసులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. వారి కష్టాలను దృష్టిలో ఉంచుకొని, సానుకూలంగా దుప్పట్లు పంపిణీ చేశామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కుంభ కోటేశ్వరరావు, ఆలూరి స్వప్న తదితరులు కూడా పాల్గొన్నారు.

## వికాస్ పబ్లిక్ స్కూల్లో బిర్సా ముండా జన్మదిన వేడుకలు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: బిర్సా ముండా భగవాని భారతీయ ఆదివాసి, స్వతంత్ర సమరయోధుడు, జానపద నాయకుడు అని మండల విద్యశాఖ అధికారులు ఆర్. శోభా చంద్, వి. శేష గోపాలం తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబర్ 15వ తేదీ వరకు ఆయన జన్మదిన వేడుకలు నిర్వహించాలి అని ఆదేశాలలో భాగంగా బిర్సా ముండా జన్మదిన వేడుకలు మంగళవారం నిజాంపట్నం వికాస్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎం ఈ ఓ లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగిస్తూ బిర్సా ముండా 19వ శతాబ్దపు చివరి రోజులలో నేటి బీహార్, ఝార్ఖండ్ అటవీ ప్రాంతంలో బ్రిటిష్ కాలంలో జరిగిన మిలినేరియన్ ఉద్యమానికి సారధ్యం ఊహించాదని తెలిపారు. 22 ఏళ్ల వయసు 1997 లోనే బ్రిటీషర్లపై యుద్ధం ప్రకటించాడని తద్వారా భారత పౌరంతత్వం చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచిపోయాడన్నారు. ఇతడి గౌరవంగా భారత పార్లమెంట్ లోని సెంట్రల్ హాల్లో ఈయన చిత్రపటం ఉందన్నారు. ఈ విధంగా సత్కరిం చబడిన ఏకైక గిరిజన నాయకుడు బిర్సా ముండా జన్మదిన వేడుకలు సందర్భముగా ఆయనను స్మరించుకుంటూ వేడుకలు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో స్కూలు యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## విద్యా, వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ



వేటపాలెం, మేజర్‌న్యూస్: విద్యా, వైద్య కళాశాలల ప్రైవేటీకరణను తీవ్రంగా వ్యతిరేకిస్తూ నవంబర్ 12న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ర్యాలీని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రాఘవరావు పిలుపునిచ్చారు. మండల కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలు ప్రజల మౌలిక హక్కులు అని, వాటిని ప్రైవేట్ చేతుల్లోకి అప్పగించే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు.ఈ ర్యాలీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజా సంఘాలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి గట్టి సందేశం ఇవ్వాలని కోరారు. అనంతరం ర్యాలీకి సంబంధించిన ప్లకార్డులను విడుదల చేశారు. కార్యక్రమంలో బొడ్డు సుబ్బారావు, ఖాదర్, ఇతర వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

## కారును ఢీకొన్న స్కూల్ బస్సు



చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాల మండలం బుర్లవారిపాలెం పరిధిలోని జాతీయ రహదారి వద్ద మంగళవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ముందు వెళుతున్న కారును వేనుక నుండి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాద సమయంలో బస్సులో 15 మందికి పైగా విద్యార్థులు ప్రయాణిస్తున్నారు. ప్రమాద ఘటనతో విద్యార్థులు ఒక్కసారిగా భయందోళనకు గురి అయ్యారు. విద్యార్థులకు ఎటువంటి గాయాలు కాకపోవడంతో పెను ప్రమాదమే తప్పింది..చెరుకుపల్లి నుండి చీరాల కు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సు విద్యార్థులతో వస్తుండగా మార్గమధ్యలో ఈ ప్రమాదం జరిగింది.కారును డ్రైవర్ నెమ్మదిగా నడుకుంటూ వెళ్ళుతుండగా వెనుక నుండి వేగంగా వచ్చిన బస్సు ఢీకొట్టడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. కారు వెనుక అద్దాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. బస్సు డ్రైవర్ అతివేగంగా బస్సును నడపడంతోనే ప్రమాదం సంభవించినట్లుగా వాహనదారులు తెలిపారు.

## కార్యకర్తను పరామర్శించిన గంగసాని



పామూరు, మేజర్‌న్యూస్: పార్టీ కార్యకర్తల పట్ల మమకారం, మానవత చాటుతూ పామూరు మండలం వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి మరోసారి ఆదర్శంగా నిలిచారు. మండలంలోని వగ్గంపల్లి పంచాయతీ పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన తేలుకుట్ల శ్రీనివాస్ యాదవ్ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన తర్వాత ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న గంగసాని హుస్సేన్ రెడ్డి స్వయంగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకుని మళ్లీ పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. కార్యకర్తలే పార్టీ బలం వారి అంకితభావమే వైఎస్సార్‌సీపీ ఆత్మఅని హుస్సేన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయ భాస్కర్ రెడ్డి, మిరియం రామారావు, ఎలిక అప్పయ్య, గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీరామ్ శ్రీనివాసులు, తుపాకుల ఆంజనేయ రెడ్డి, మద్దులూరి మహేష్, వాకమల్ల కోటి రెడ్డి, మన్నం మాధవ, గంధం ఏలియేజర్, దబ్బుగొట్టు శివ, సయ్యద్ మహమ్మద్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన 69వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ టోర్నమెంట్






ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉమ్మడి ప్రకాశం జిల్లా అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి పోటీలను టోర్నమెంట్ కం సెలక్షన్స్ 2025 నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఒంగోలు నందు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో ఏపీ రాష్ట్రంలో 13 ఉమ్మడి జిల్లాలు నుండి దాదాపు 700 మంది ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు డిసెంబర్ 1 జరగనున్న జాతీయ స్థాయి పోటీలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ నిర్వహించు పోటీల్లో పాల్గొంటారని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.కిరణ్ కుమార్ తెలిపారు. ఈ పోటీకు స్కూల్ గేమ్స్ సెక్రటరీలు చక్కా వెంకటేశ్వర్లు, ఏ.శిరీష కుమారి పర్యవేక్షించారు.

# రేషన్‌కు బదులు నీళ్ల క్యాను

- శతకోడులో రేషన్ మోసాలు బహిర్గతం
- అధికారులు ఎక్కడున్నారు..?



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పుల్లలచెరువు మండలంలోని శతకోడు గ్రామంలో రేషన్ షాపు డీలర్లు పేదల రేషన్‌పై దారుణమైన మోసానికి పాల్పడుతున్న ఘటన వెలుగులోకి వచ్చింది. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న బియ్యాన్ని స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తూ, కార్డుదారులను మోసం చేస్తున్న తీరు స్థానికులను షాక్‌కు గురిచేసింది. గ్రామస్థుల సమాచారం ప్రకారం, శతకోడు రేషన్ షాపులో బియ్యం తూకం వేయాల్సిన స్థలంలో వాటర్ క్యాన్‌లు ఉంచి తూకం చూపించే ఘటన బయటపడింది. లబ్ధిదారులకు సరిపడా బియ్యం అందకపోవడంతో పాటు, కొంతమంది కార్డుదారుల వేలిముద్రలు తీసుకుని బియ్యం ఇవ్వకుండా నగదు బదిలీ చేస్తున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇంకా విచిత్రమేమిటంటే తూకం వేయడానికి బియ్యం బస్తా బదులుగా కాటా మీద వాటర్ బాబుల్ పెట్టి బరువు చూపిస్తున్నాడు. ఇలాంటి అక్రమాలు పేదల రేషన్‌పై డీలర్లు తెరమీదే దందా సాగిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మేము వేలిముద్ర వేస్తే బియ్యం ఇవ్వడం లేదు, డబ్బులు ఇస్తున్నారు. మాకు డబ్బులు కాదు, బియ్యం కావాలి," అంటూ గ్రామ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికులు చెబుతున్నదేమిటంటే, ఇది ఒకే షాపులో జరిగే మోసం కాదని, మండలంలోని మరికొన్ని రేషన్ షాపుల్లో కూడా ఇలాంటి అక్రమాలు జరుగుతున్నాయని సమాచారం. కొందరు రాజకీయ నాయకుల ఆశ్రయంతో ఈ రేషన్ దందా నిరభ్యంతరంగా సాగుతోందని ప్రజలు మండిపడుతున్నారు. అధికారులు పలు ఫిర్యాదులు వచ్చినా తనిఖీలు చేయకపోవడం, చర్యలు తీసుకోకపోవడం డీలర్లకు మరింత ధైర్యం ఇచ్చిందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇక ఈ ఘటన వెలుగులోకి రావడంతో, జిల్లా సివిల్ సప్లై, తూనికలు కొలతల శాఖ అధికారులు వెంటనే స్పందించి విచారణ జరపాలని, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కార్డుదారులు డిమాండ్ చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కొనసాగితే పేదల బియ్యం గల్లంతవుతుంది. రేషన్ వ్యవస్థ పట్ల ప్రజల్లో నమ్మకం దెబ్బతినకుండా కఠిన చర్యలు తీసుకోవాలి అని స్థానికులు హెచ్చరించారు.



## పరిశ్రమలు ఉపాధి కల్పన ప్రారంభోత్సవంలో తెలుగు తమ్ముళ్లు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: పిసిపల్లి మండలం గుంటూరు లింగన్నపాలెంలో జరిగిన పరిశ్రమలు ఉపాధి కల్పన బహిరంగ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభకు డైనమిక్ లీడర్ కనిగిరి అభివృద్ధి ప్రదాత సరైనోడు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పాల్గొన్న హనుమంతునిపాడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో



హనుమంతుని పాడు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతి రెడ్డి సింగల్ విండో చైర్మన్ కుందూరు నారాయణ రెడ్డి మండల ఉపాధ్యక్షులు కోటపాటి శేషయ్య ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, ఆర్‌టిఆర్ గాయం కృష్ణారెడ్డి రైతు సంఘం అధ్యక్షులు కందుల వెంకటసుబ్బారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కూడలి రోశయ్య కూరాకు బాల నారాయణ, దేవి రెడ్డి రాజారామిరెడ్డి, లింగంగుంట్ల గ్రామ పార్టీ అధ్యక్షులు బూసి కోటిరెడ్డి, సొసైటీ విండో డైరెక్టర్ వేశపోగు రాజేష్, టీడీపీ నాయకులు కూరకు వెంకట్, రైతు అధ్యక్షులు గాయం రామిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తి తిరుపాలు, నియోజకవర్గం యస్‌సి సెల్ అధ్యక్షులు బాలసాని కోటయ్య యూనిట్ ఇంచార్జ్ రాజా రామిరెడ్డి కార్యనిర్వాహక కార్యదర్శి చీకటి వెంకట సుబ్బయ్య కార్యదర్శి మాలపాటి తిరుపతి రెడ్డి, తిమ్మారెడ్డి సర్పంచ్ కూడలి దశరథ, దొడ్డిచింతల సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, టీడీపీ సినీయర్ నాయకులు గంగిరెడ్డి రమేష్ రెడ్డి, హనుమం తునిపాడు వైస్ ప్రెసిడెంట్ కత్తి కిషోర్, యేండ్లూరి అశోక్, మాజీ ఎయంసి డైరెక్టర్ కొండేపోగు రాబర్ట్, గ్రామ పార్టీ అధ్యక్షులు దరిశనం వెంకటేశ్వర రెడ్డి, పెనుమాల బాల చెన్నయ్య, ఘోర రంగయ్య, గరటయ్య, దేవి రెడ్డి శ్రీనివా సులు, వేము వెంకయ్య, షేక్ జిలాని, కనకరాజు, మన పాటి నారాయణ, గుమ్మ నాగూరు, గుమ్మ కొండయ్య, పోతిరెడ్డి తిరుపతిరెడ్డి, కొటికల బాలబాదుర్ల, సానికొమ్ము సుబ్బారెడ్డి, గాద జయరాం రెడ్డి, మండలంలోని కేఎస్ఎస్ సభ్యులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## కుంకులమర్రులో ఓ ఇంట్లో భారీ చోరి





- 9 లక్షల విలువ గల 18 సవర్ల బంగారు నగలు అపహరణ

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: కారంచేడు మండలం కుంకలమర్రు భారీ చోరి జరిగిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి తాళాలు పగల కొట్టి, ఇంట్లోకి చొరబడిన దొంగలు బీరువా పగల కొట్టి 18 సవర్ల బంగారు నగలను అపహరించుకుపోయారు. భాదితులు తెలిపిన వివరాల ప్రకారం కారంచేడు మండలం కుంకలమర్రులోని పెద్ద బజారు లో నివాసం ఉంటున్న అర్వపల్లి కోటేశ్వరరావు కిరాణా దుకాణం నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే ఈ నెల 10 వ తేదిన కుటుంబసభ్యులతో ద్వారక తిరుమలకు దైవ దర్శనం కు వెళ్లి అదే రోజు అర్ధరాత్రి సమయంలో ఇంటికి రావడం జరిగింది. ఇంటి తాళాలు తీసేందుకు చూడగా అప్పటికే తాళాలు పగలకొట్టి ఉన్నాయని అన్నారు. ఇంట్లో కి వెళ్ళి చూడగా ఇంట్లో వస్తువులు చెల్లా చెదురుగా పడి ఉన్నాయని బీరువా లాకర్ ను పగల కొట్టి దుండగులు సుమారు తొమ్మిది లక్షల విలువ గల 18 సవర్ల బంగారు నగలను దుండగులు అపహారించుకుపోయినట్లుగా గుర్తించామని అన్నారు. వెంటనే చోరీ జరిగిన ఘటన పై కారంచేడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని అన్నారు సమాచారం అందుకున్న డీస్పీ ఎండి మొయిన్ సంఘటన స్థలానికి చేరుకొని భాదితుల నుండి వివరాలు సేకరించారు. ఈ మేరకు కారంచేడు ఎస్సై ఖాదర్ భాషా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. రంగంలోకి దిగిన క్లూస్ టీం సిబ్బంది నిందితుల వేలిముద్రలను సేకరించారు. అయితే ఎప్పుడు ప్రశాంతగా ఉండే కుంకులమర్రు లో ఈ దొంగతనం జరగడం తో గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. పోలీసులు రాత్రిపూట గస్తీ ముమ్మరం చేయాలని గ్రామప్రజలు కోరుకుంటూన్నారు.

## యూనియన్ బాంక్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం యూనియన్ బ్యాంక్ లో యూనియన్ బాంక్ 107వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం మేనేజర్ కె. మానస ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మానస మాట్లాడుతూ 1973 వ సంవత్సరంలో కర్లపాలెంలో యూనియన్ బ్యాంక్ స్థాపించడం జరిగిందన్నారు. కర్లపాలెం మండల పరిధిలో దాదాపు 30000 వేల మంది ఖాతాదారులతో,300 కోట్ల వ్యాపారం కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా రీజనల్ హెడ్ మాధురి, ఎమ్ డి అండ్ సీఈఓ ఆశిష్ పాండే,ఖాతాదారులకు ఫౌండేషన్ దినోత్సవం పురస్కరించుకొని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆల్ ఇండియా యూనియన్ బ్యాంక్ ఆఫీసర్స్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మెండు మహేంద్ర భాస్కరరావు పాల్గొని మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 1919 లో 4 బ్రాంచ్ లతో ప్రారంభించి నేటికి దాదాపు 8621 బ్రాంచ్ లు ,8910 ఏ టి ఎమ్ లతో దేశం మొత్తం విస్తరించి ఉన్నాయన్నారు. చిన్న సన్నకారు వ్యవసాయ దారులకు, చేతి వృత్తుల వారు, స్వయం సహాయక సంఘాలకు,చిన్న ,పెద్ద పరిశ్రమలకు మొదలైన అనేక రంగాల వాటికి యూనియన్ బ్యాంక్ ఆర్థిక సాయం అందిస్తూ దేశ ఆర్థిక,సామాజిక అభివృద్ధికి కృషి చేస్తుంది అన్నారు. ప్రస్తుత ఎమ్ డి ,సీఈఓ ఆశిష్ పాండే వివిధ రంగాల లో బ్యాంక్ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. సిబ్బంది కృషి తోనే బ్యాంక్ నేడు ఇంత స్థాయికి చేరుకుం దన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల సంఘము మండల అధ్యక్షులు గుంద్రెడ్డి శివ, డిప్యూటీ మేనేజర్ స్రవంతి ,సిబ్బంది శ్రీనివాసరావు, భాను అనీషా, సందీప్, జగదీష్ కుమార్, మహేష్,గోపి, జనకమహారాజ్, ప్రసాద్, జ్యోతి,బ్యాంక్ మిత్రాలు,తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రజాఉద్యమ నిరసన ర్యాలీకి తరలిరావాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలను నిరసిస్తూ వైసిపి అధినేత, మాజీముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పిలుపుమేరకు బుధవారం కనిగిరి పట్టణంలో వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ అధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజాఉద్యమ నిరసనర్యాలీలో మండలంలోని వైసిపి ప్రజాప్రతినిధులు నాయకులు అభిమానులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని వైసిపి జిల్లా ప్రధానకార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి(సర్పంచ్)శ్రేణులను కోరారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ పేదవిద్యార్థులకు ఉచితంగా వైద్యవిద్యను అందించాలని వైసిపి ప్రభుత్వం 17మెడికల్ కళాశాలలను మంజూరు చేయించి మెడికల్ విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా తరగతి గదులు కూడా ప్రారంభించినట్లు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత స్వార్ధపూరిత ఆలోచనతో పేదవిద్యార్థులకు వైద్యవిద్యను దూరం చేయడానికి మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలని ప్రయత్నిస్తున్నట్లు అందుకు నిరసనగా ప్రజాఉద్యమంతో నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు చేపట్టి సంభదిత అధికారులకు వినతిపత్రం అందజేసి నిరసన తెలుపుతున్నట్లు మండలంలోని వైసిపి శ్రేణులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముత్యాల నారాయణరెడ్డి వైసిపి శ్రేణులకు పిలుపునిచ్చారు.

## బాంబు పేలుడిపై అప్పిశెట్టి విచారం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: దేశ రాజధాని ఢిల్లీ ఎర్రకోట సమీపంలో బాంబు పేలుడు దుర్ఘటన విచారకరమని ఈ ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఘటనలో 9 మంది మృతి చెందగా 24 మంది గాయపడ్డారని ఆయన అన్నారు గాయపడి చికిత్స పొందుతున్న వారిని దేశ ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర హోం మంత్రి అమిత్ షా పరామర్శించడం అభినందనీయమని అన్నారు. ఈ సంఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని వారు ఎంతటి వారైనా శిక్షపడేలా చూడాలని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



## మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు మంగళవారం ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీబెగ్ ప్రసంగిస్తూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి అన్నారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి చైర్మన్ అలిభేగ్, కళాశాల డైరెక్టర్ మీర్జా మహమ్మద్ మసూద్ అలీబేగ్, ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీధర్‌లు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఈడి కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌కె మహమ్మద్ రఫీ, సిబ్బంది పాల్గొన్నారు.



## వ్యవసాయ ప్లాంటేషనులో కదిరి పార్ధసారధి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబురావు వ్యవసాయ కళాశాలలో వ్యవసాయ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు తమఅభ్యసనలో భాగంగా బంతిపూల ప్లాంటేషన్ అదేవిధంగా కూరగాయల సాగును కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ కదిరిపార్ధసారధి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కృషిని అభినందిస్తూ సాగుచేసిన కూరగాయలు బంతిపూలను గ్రామాల్లో ప్రజలకు గిట్టుబాటు ధరకు విక్రయించాలని అదేవిధంగా విద్యార్థులు వ్యవసాయ రంగంలో మెళకువలు తెగుళ్ల నివారణ, అధిక దిగుబడి సాధించడానికి తీసుకోవలసిన చర్యలు గ్రామీణ రైతులకు వివరించాలని విద్యార్థులకు సూచించి విద్యార్థుల మంచిప్రతిభ కనబరచి కళాశాలకు మంచిపేరు తీసుకురావాలని తెలిపి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కదిరిపార్ధసారధి, కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, అధ్యాపక సిబ్బంది,విద్యార్థులు ఉన్నారు.

# అక్రమ విద్యుత్‌పై విజిలెన్స్ తనిఖీలు

**45 బృందాలతో ఏకకాలంలో తనిఖీలు – రూ.3.50 లక్షల జరిమానా**



చీమకుర్తి, మేజరన్యూస్: అక్రమ విద్యుత్ వాడకం పై విద్యుత్ శాఖ విజిలేన్స్ అలాగే ఆపరేషన్ అధికారులు మంగళవారం చీమకుర్తి మండల పరిధిలోని మర్రిచెట్లపాలెం సెక్షన్ పరిధిలో 45 బృందాలుగా విస్తృత తనిఖీలు చేప్పట్టి మొత్తము కేసులు నమోదు చేయటమే కాకుండా 3లక్షల యాబై వేలు అపరాధ రుసుము వసులు చేసినట్లు మాకినేని హరిబాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, ఒంగోలు వారు తెలిపారు. 20 మంది అధికారులు, 60మంది విద్యుత్ సిబ్బంది 45బృందాలుగా ఏర్పడి మర్రిచెట్లపాలెం సెక్షన్ లో విద్యుత్ సర్వీసెస్ లు తనిఖీ చేసారు. మీటర్ ఉండి విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న ఇద్దరిని గుర్తించి యాభై వేలు, మీటర్ లేకుండా డైరెక్ట్ గా వాడుకొను చున్న 6 మందిని గుర్తించి ఇరవై వేలు అనుమతి కన్నా అధిక కేటగిరీలో విద్యుత్ వాడుకొనుచున్న 6 మందికి ఇరవై వేలు అలాగే అనుమతించిన లోడు కంటే అదనంగా విద్యుత్ వాడుకుని 28 మందికి 2లక్షల అరవై వేలు అపరాధ రుసుము విధించినట్లు తెలిపారు అలాగే విద్యుత్ సర్వీసుల తనిఖీలు విద్యుత్ చట్టంకు లోబడి ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో టి.హైమవతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిపిఇ మోహనరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, చీమకుర్తి, జి.పాండు రంగారావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఒంగోలు శ్రీకాంత్ ఒంగోలు డిఇఇ కే.వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిపిఇ ఒంగోలు, శ్రీ.కె. కోటయ్య, బి. కోటేశ్వరరావు, అసిస్టంట్ ఇంజనీర్, డీపీఇ, ఒంగోలు, డివిజన్లో ఉన్న ఇతర ఏఈ లు మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారని విద్యుత్ శాఖ, మర్రిచెట్లపాలెం. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.శ్రీనివాస రావు తెలిపారు.

## నేడు వెన్నంపల్లెలో స్వామిత్వ గ్రామసభ



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముక్తాపురం గ్రామపంచాయతీ వెన్నంపల్లి గ్రామంలో స్వామిత్వ గ్రామసభ బుధవారం ఉదయం 9గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఎస్.సత్యం మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామసర్పంచ్ అధ్యక్షతన జరగనున్న ఈ గ్రామసభకు గ్రామంలోని భూహక్కుదారులందరూ తప్పక హాజరు కావాలని, కొలతల విషయంలో ఏదైనా అభ్యంతరం ఉన్నట్లయితే సంబంధిత ఆధారిత పత్రాలతో గ్రామ సభ దృష్టికి తీసుకురావాల్సి ఉంటుందని తెలియజేశారు. స్వామిత్వ గ్రామసభలో నోడల్ అధికారిగా డిప్యూటీ ఎంపీడీవో జెసిహెచ్ చెన్నారావు వ్యవహరిస్తారని, స్వామిత్వ సర్వే సిబ్బంది అందరూ కూడా కార్యక్రమంలో హాజరు కావాల్సి ఉంటుందని తెలియజేశారు.

## కందిలో యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన



దర్శి, మేజర్‌న్యూస్: కంది సాగుచేసిన రైతులకు మేలైన యాజమాన్య పద్ధతుల గురించి ఏడిఏ బాలాజీ నాయక్ వివరించారు. జి.ఎ.పి పొలం బడి కార్యక్రమం పోతవరం ఆర్.ఎస్.కె పరిధిలోని తానంచింతల గ్రామంలో కంది పంటలో మండల వ్యవసాయ అధికారి కె.రాధ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో దర్శి ఎ.డీ.ఎ కె.బాలాజి నాయక్ పాల్గొని కంది సాగు చేసే రైతులకు మేలైన యాజమాన్య పద్ధతులు గురించి వివరించడం జరిగింది. అన్నదాత సుఖీభవ పథకం కొరకు పొలమును ఆధారు నెంబర్ లింకు చేసుకొని ఉండాలని తెలియజేశారు. అదే విధంగా రైతులు వారి బ్యాంకు ఖాతాలు ఎన్.పి.సి.ఎల్ ఇనాక్టివ్ ఉన్నచో యాక్టివేట్ చేయించుకోలవాలని, ఇందుకోసం బ్యాంకులను సంప్రదించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, వ్యవసాయ సహాయకులు తిప్పస్వామీ, షేక్ బాజీ, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## జానపద నృత్యప్రదర్శనలో కెజిబివి ఉపాధ్యాయిని ప్రధమస్థానం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఈ నెల 9వతేది సోమవారం పల్నాడు జిల్లా నరసరావుపేట ఎస్ఎస్ఎన్ కళాశాల ఆవరణలో పల్నాడు బాలోత్సవం కమిటీ అధ్వర్యంలో ఉపాధ్యాయుల రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీల్లో సిఎస్ పురంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో హిందీ ఉపాధ్యాయురాలు టి.అనిత జానపద నృత్యంలో మంచిప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సాధించినట్లు కెజిబివి ప్రిన్సిపాల్ షేక్ రేష్మ తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు జానపద నృత్యం కోయపాత్రలో ఉత్తమ నృత్యప్రదర్శన చేసిన ఉపాధ్యాయిని అనితను పలువురు అభినందించి అనంతరం నిర్వాహకులు ప్రశంసాపత్రం మెమోంటో అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో కెజిబివికి గుర్తింపు తీసుకువచ్చిన అనితను కెజిబివి ప్రిన్సిపాల్ షేక్ రేష్మ, సిబ్బంది అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్థిక దోపిడి సామాజిక పీడల నుండి విముక్తి పొందాలి



వెలిగండ్ల, మేజర్ న్యూస్: ఆర్థిక దోపిడి సామాజిక పీడల నుండి విముక్తి పొందాలంటే సోషల్ నిజమే మార్గమని మండల సిపిఎం పార్టీ నాయకులు రాయల మాలకొండ అన్నారు. మంగళవారం సోషలిస్టు విప్లవ దినోత్సవాలు సందర్భంగా వెలిగండ్ల బస్టాండ్ సెంటర్ నందు కరపత్రాలు పంపిణీలో భాగంగా వారు మాట్లాడారు.

## ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతి గృహానికి ఆర్వో ప్లాంట్ బహూకరణ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతి గృహమునందు మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ వైద్యులు, డాక్టర్ బి జవహర్ ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి జవహర్ మాట్లాడుతూ మా లయన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి తరఫున అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నాము అందులో భాగంగా ప్రభుత్వ ఎస్సీ బాలికలు వసతి గృహమునకు 50వేల రూపాయలు విలువగల ఆర్వో వాటర్ ప్లాంట్‌ను లయన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి గోలి రామలింగశర్మ జ్ఞాప కార్థం నిరుపేద ఎస్సీ బాలికలకు మంచినీరు కొరకు ఎస్సీ గర్ల్స్ హాస్టల్లో ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి వ్యవస్థాపకులు ప్రముఖ వైద్యులు డాక్టర్ బి జవహర్, లైన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి ప్రెసిడెంట్ చలువాది పార్థసారథి, ట్రెజరర్ ఎస్.అంజిరెడ్డి, పి.ఆర్.ఓ, కె. వడ్డెకాసులు మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి గెలాక్సీ ప్రెసిడెంట్ కె.ఏడుకొండలు సెక్రెటరీ బొడ్డు ఆంజనేయులు, సభ్యులు బి శ్రీనివాసరావు, ఎం.చంద్రశేఖర్‌రెడ్డి, ఎం.రాజా, ఎం. శ్రీహరి, ఎస్సీ హాస్టల్ వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

## మానేపల్లి గ్రామంలో సమిత్వ గ్రామసభ




పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మానేపల్లి గ్రామ పంచాయతీలో మంగళవారం గ్రామ సచివాలయంలో సమిత్వ గ్రామ సభ ఘనంగా నిర్వహించబడింది. ఈకార్యక్రమంలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామ సభలో భాగంగా పంచాయతీ సిబ్బంది తయారు చేసిన సమిత్వ ఇంటి హక్కుల యాజమాన్య పత్రాలను గృహయజమానులు పరిశీలించేందుకు ఉంచారు. యజమానుల ఇంటి హక్కులు, స్థల వివరాలు సరిగ్గా ఉన్నాయా అనే అంశంపై 9(2) నోటీసులను వారికి అందజేశారు. ఏవైనా లోపాలు లేదా పొరపాట్లు గమనించిన గృహ యజమానులు 10(2) నోటీసుల ద్వారా తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్థులు కూడా తమ హక్కు పత్రాలను పరిశీలించి సిబ్బందికి సహకరించారు. పంచాయతీ అధికారులు ఈ కార్యక్రమం ద్వారా అన్ని గృహ హక్కుల పత్రాలను సక్రమంగా సిద్ధం చేసి గృహ యజమానులకు అందజేయనున్నట్లు తెలిపారు.

## డిసీసీలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు




ఒంగోలు, మేజర్‌న్యూస్ : స్వతంత్ర సమరయోధుడు, భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఒంగోలులోని ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి జిల్లా అధ్యక్షులు షేక్ సైదా పూల మాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అబుల్ కలాం ఆజాద్ భారత దేశానికి 11 సంవత్సరాలు పాటు విద్యా శాఖ మంత్రిగా పని చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కెకెసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలగతోటి సుధీర్ వర్మ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గోరంట్ల కోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రావుఫ్, సుదీప్, యలమంద, చౌదరి పాల్గొన్నారు.

## 108లో ప్రసవం - ఆడబిడ్డకు జననం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: 108 వాహనంలో డెలివరీ కోసం ఒంగోలు రిమ్స్ కు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో 108లో ప్రసవం జరిగి ఆడబిడ్డకు జన్మనిచ్చింది, తల్లి బిడ్డ క్షేమంగా ఉండటంతో 108 వాహన ఈఎంటి అరుణ్, పైలెట్ సుభాని భాషలను 108 డి.ఎం.ఎస్. విజయ్ కుమార్, ఓఇ జి.శివరాంలు అభినందించారు. డెలివరీ కోసం గర్భిణీని చీమకుర్తి ప్రభుత్వాసుపత్రికి 108లో తీసుకెళ్లగా, డెలివరీ కోసం ఒంగోలు రిమ్స్ తీసుకువెళ్లాలని సూచించడం తో, ఒంగోలు రిమ్స్‌కు తరలిస్తుండగా, ఒంగోలులోని వర్మ గ్రాండ్ హెూటల్ దగ్గరకు వచ్చేసరికి గర్భిణీకి నొప్పులు రావడంతో 108వాహనాన్ని ప్రక్కకు తీసి ఈఎంటి అరుణ్, పైలట్ సుభాని భాషలు డెలివరీ చేశారు. 108 వాహనంలోనే ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉండడంతో, వారి బంధువులు 108వాహన సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షుబ్లి ఎంహెచ్పిఎస్ ఆదేశాల మేరకు మార్కాపురం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా భారతదేశ మొట్టమొదటి విద్యా శాఖ మంత్రి అయిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. కమిటీ అధ్యక్షులు, టిడిపి టౌన్ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ మొగల్ జాబీర్ హుస్సేన్ బేగ్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఆజాద్ గురించి వివరించారు. మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి మార్కాపురం అధ్యక్షులు, టిడిపి మార్కాపురం టౌన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు మొగల్ జాబీర్ హుస్సేన్ బేగ్, గౌరవాధ్యక్షులు షేక్ తాజ్ హుస్సేన్, టిడిపి మైనారిటీ నాయకుడు మొగల్ షాకీర్, ఉపాధ్యక్షులు షేక్ కబీర్, సెక్రటరీ షేక్ సిలార్, కమిటీ అడ్వైజర్ సయ్యద్ షాదా, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు షేక్ తౌఫిక్, మొగల్ జాకీర్, బీసీ సెల్ సభ్యులు అలీ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పార్థసారథిని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి జిల్లా నాయకులు



పొదిలి, మేజర్ న్యూస్: రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు. గృహ నిర్మాణ శాఖామంత్రి కొలుసు పార్థసారథిని మంగళవారం విజయవాడలోని వారి స్వగృహంలో పలువురు టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగామంత్రి పార్థసారథిని శాలువాలు కప్పి,పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా పలు విషయాలపై మంత్రితో వారు చర్చించారు. మంత్రిని కలిసిన వారిలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీలు పోల్లా నరసింహారావు. గుమ్మ గంగరాజు. ఒంగోలు ఏఎంసీ చైర్మన్ రాచగొర్ల వెంకట్రావు,రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ నక్క శీను, కొనకనమి ట్ల మండల టిడిపి అధ్యక్షులు మోర బోయిన బాబురావు తదితరులు ఉన్నారు.

## రిమ్స్‌లో యూరాలజీ ఆధునాతన శస్త్ర చికిత్స పరికరాలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: పెద్ద కార్పొరేట్ ఆసుపత్రుల్లో మాత్రమే లభ్యం అయ్యే యూరాలజీ శస్త్ర చికిత్స పరికరాలు ఇప్పుడు ఒంగోలు జిజిహెచ్‌లో అందుబాటులోకి వచ్చాయని, ప్రభుత్వం రూ.2కోట్లు వెచ్చించి మూడు ముఖ్యమైన పరికరాలు జిజిహెచ్ ఒంగోలుకు కేటాయించడం శుభపరిణామం అని జిజిహెచ్ సూపరెంటెండెంట్ డా ఎస్. మాణిక్యరావు అన్నారు. జిజిహెచ్ యూరాలజీ విభాగానికి ప్రభుత్వం సమకూర్చిన యూరో డైనమిక్ సిస్టం, డస్ట్ లేజర్ పరికరం, క్వాంటాలితో అనే పరికరాలను ఒంగోలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా అశోక్ కుమార్‌తో కలిసి అయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ పరికరాల ద్వారా నొప్పి అధిక రక్త స్రావం లేకుండా, మూత్రాశయ పనితీరు పరీక్ష, లేజర్ ద్వారా రాళ్లను తొలగించడం లేదా చిన్నవిగా చెయ్యడం లాంటి ప్రయోజనాలు పేషంట్లకు లభిస్తాయంని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూరాలజీ విభాగ అసోసియేట్ ప్రొఫెసర్ డా. గోలిమి కిరణ్, డిప్యూటీ సూపరెంటెండెంట్ డా. ఏడుకొండలరావు, వైస్ ప్రిన్సిపాల్ డా సుధాకర్, సిఎస్ఆర్ఎంవో డా. మాధవీలత, ఒబిజి హెచ్‌వోడి డా. సంధ్యారాణి, అసిస్టెంట్ ప్రొఫెసర్ మాలకొండా రెడ్డి, డా. రసూల్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పాల్గొన్నారు.

## అసోసియేషన్ ఎన్నికలకు 21 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం



పొదిలి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్, గజిటెడ్ ఉద్యోగుల అసోసియేషన్ పొదిలి తాలూకా యూనియన్ ఎన్నికల షెడ్యూల్ ను కంభం తాలూకా అధ్యక్షుడు ఎన్నికల అధికారి వి రాధాకృష్ణమూర్తి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసారు. ఈ నెల 21 తేదీన నామినేషన్ ప్రక్రియ ప్రారంభించనున్నట్లు తెలియజేశారు. ఈ నామినేషన్ ప్రక్రియలో పొదిలి, కొనకమిట్ల, మర్రిపూడి మండలాల్లోని ఉద్యోగులు పాల్గొనాలని తెలిపారు. ఈ విషయాన్ని పొదిలి తాలూకా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు లేల్ల శ్రీనివాస్ రెడ్డి, సంధాని భాష లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నిక ప్రక్రియలో భాగంగా పొదిలి తాలూకాకు అధ్యక్షుడు, సహాధ్యక్షుడు, కార్యదర్శి,ఉపాధ్యక్షులు ,సంయుక్త కార్యదర్శులు మరియు కోశాధికారి పదవులకు ఈనెల 28వ తేదీన పొదిలి ఎన్జిఓ కార్యాలయంలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికలకు సహాయ అధికారిగా ఎం సుభాని ని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ శరత్ మరియు ఆర్ సి హెచ్ కృష్ణారెడ్డి నియమించినట్లు తెలిపారు.





# మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం ఆదర్శనీయం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్‌కలామ్ ఆజాద్ జీవితం ఆదర్శనీయం అనుసరణీయం అని ప్రకాశం జిల్లా రెవిన్యూ డివిజనల్ అధికారి బి.చిన్న ఓబులేసు అన్నారు. మంగళవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి సందర్భంగా ప్రకాశం జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో స్థానిక పాత మార్కెట్ వద్ద గల ఆయన విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఓ చినబాబు లేసు మాట్లాడుతూ 1888 నవంబర్ 11న మక్కాలో జన్మించిన అబుల్ కలాం ఆజాద్ అసలు పేరు మొహియుద్దీన్ అహ్మద్ అని తెలిపారు. అతి చిన్న వయసులోనే భారత కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షులుగా ఆయన పనిచేశారని తొలి విద్యాశాఖ మంత్రిగా దేశంలో విద్యాశాఖలో సంస్కరణలు ప్రవేశపెట్టిన ఘనత ఆయనదే అని కీర్తించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యులు షేక్ కఫీల్ భాష, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పఠాన్ హనీఫ్ ఖాన్ రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ అజీమున్నీసా, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా, ముస్లిం ప్రజా సంఘాల నాయకులు పఠాన్ కరిముల్లా ఖాన్, సయ్యద్ ఇస్మాయిల్, షేక్ అబ్దుల్ రవూఫ్, తెలుగుదేశం నాయకులు షేక్ సిలార్, షేక్ కాలేషా బాబు, షేక్ అన్వర్, షేక్ మోమిన్, ముస్లిం రచయితల సంఘం అధ్యక్షులు షేక్ మహబూబ్ జాన్ పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ సామాజిక బాధ్యత : ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి

### ఆర్టీసి బస్టాండ్ సమీపంలో 'స్వచ్ఛ భారత్'పై అవగాహన




ఒంగోలు, మేజర్‌న్యూస్ : స్వచ్ఛభారత్ యాక్షన్ ప్లాన్ ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టర్ వారి సౌజన్యంతో ఏ మస్వ్ క్లీనింగ్ ప్రోగ్రాం ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి స్వచ్ఛభారత్ కార్యక్రమం అనేది ప్రతిఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని ఈ కార్యక్రమము ప్రతి పురజనులు విద్యార్థుల వైద్యుల న్యాయవాదుల ఉద్యోగస్తులు మహిళలు అందరూ వ్యక్తిగతంగా శ్రద్ధ వహించి సమాజ పరిశుభ్రత పాటిస్తూ చెట్లు పెంచుతూ వాతావరణ సమతుల్యత కాపడుకోలని అలాగే వికసిత్తు భారత్ 2044 నాటికి భారతదేశము స్వచ్ఛ భారతదేశముగాను స్వర్ణ భారతదేశముగాను కాలుష్యం లేని అభివృద్ధి చెందిన దేశముగాను రూపాంతరం చెందాలని పేర్కొని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం రిజిస్టార్ ప్రొఫెసర్ హరిబాబు, ఆంధ్రకేసరి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్షప్రీతం దేవ్ కుమార్, ప్రత్యేక ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టర్ హైదరాబాద్ ప్రతినిధి కార్యక్రమం గురించి వివరించారు.




## ఎస్ హెచ్‌జిల వార్షిక రుణ ప్రణాళిక, వ్యాపార అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ తరగతుల ప్రారంభం

పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక వెలుగు, డి ఆర్ డి ఏ కార్యాలయంలో 11 మండలాల సిబ్బంది,పొదిలి మండల సమాఖ్య ఈసీ మెంబర్లకు వార్షిక రుణ ప్రణాళిక, వ్యాపార అభివృద్ధి ప్రణాళిక ల పై మూడు రోజుల శిక్షణ తరగతులను మంగళవారం ప్రారంభించారు.మొదటి రోజులో భాగంగా అందర్నీ ఆరు గ్రూపులుగా ఏర్పాటు చేసి వారి ద్వారానే చార్టు పైన ఒక గ్రూపు సభ్యురాలు అవసరాలు ,ఆ గ్రామ సంఘ అవసరాలు ఏముంటాయని చార్ట్ ల రూపంలో రాసి చర్చించడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ లక్ష్మీ రెడ్డి పాల్గొని ఆయన మాట్లాడుతూ గ్రామ సంఘ సభ్యులకు అవసరాలను యాక్షన్ ప్లాన్ ద్వారా తయారుచేసుకొని వాటిని బిజినెస్ రూపంలో తయారు చేయాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పొదిలి ,దొనకొండ ,కురిచేడు, మద్దిపాడు చీమకుర్తి ,వెలిగండ్ల పొన్నలూరు, కొండేపి, సింగరాయకొండ ,రాచర్ల , తర్లపాడు మండలాల ఏపిఎంలు, ఎల్ సి లు,సీసీలు, అకౌంటెంట్లు, జిల్లా ఐబి యాంకర్ పర్సన్ ఆదిశేషయ్య, ట్రైనర్స్ నాగులప్పలపాడు ఏపీఎం నరేంద్ర, అర్ధవీడు ఏపిఎం రమేస్, పొదిలి ఏపిఎమ్ గోపాలకృష్ణ, సమాఖ్య అధ్యక్షురాలు మెహరున్నిషా ,సెక్రెటరీ సులోచన, కోశాదికారి అరుణ,పొదిలి మండల సమాఖ్య ఈ సీ మెంబర్లు పాల్గొన్నారు.

## 16న 'సనాతన ధర్మక్షయము - కలి ధర్మమయము' పుస్తకావిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రముఖ కవి అచ్యుతుని శ్రీనివాసరావు రచించిన సనాతన ధర్మము కలి ధర్మక్షయళము పుస్తకం ఆవిష్కరణ ఈనెల 16వ తేదీ జరుగుతుందని నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం (నరసం) రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు తేళ్ళ అరుణ తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ కోడూరి వెంకటేశ్వరరావు మంగళవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తేళ్ళ అరుణ మాట్లాడుతూ 16వ తేదీన ఒంగోలు జిల్లా గ్రంథాలయంలో సాయంత్రం నాలుగు గంటల నుంచి కార్యక్రమం ప్రారంభం అవుతుందని తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోడూరి వెంకటేశ్వరరావు పాల్గొంటారని ప్రముఖ కవి డాక్టర్ బీరం సుందర రావు పుస్తక సమీక్ష చేస్తారని పేర్కొన్నారు. ఇంకా పలువురు సాహిత్య వేత్తలు విశిష్ట అతిథులుగా, గౌరవ అతిథులుగా పాల్గొంటారని ఆమె తెలిపారు. అదేవిధంగా సాహిత్య రంగంలో కృషిచేసిన పలువురికి ఆత్మీయ పురస్కారాలు అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. జిల్లా గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సాహిత్య వేత్తలు, కవులు, కళాకారులు, సాహిత్య అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని తేళ్ళ అరుణ విజ్ఞప్తి చేశారు .కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి, జిల్లా కోశాధికారి బీరం అరుణ, 35వ డివిజన్ కార్పొరేటర్ ఆదిపూడి గిరిజా శాండిల్య తదితరులు పాల్గొన్నారు.

